
ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
శుక్రవారం, 5 సెప్టెంబరు 2025

సర్దుబాటు.. ఇంకెన్నాళ్లు?

- విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయుల కూర్పులో జాప్యం
- స్టూడెంట్స్ లేని అష్ణగుర్తి పాఠశాలలో ముగ్గురు టీచర్లు
- ఇందిరానగర్ పాఠశాలలో 429 మందికి 17 మంది..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేసే ప్రక్రియ ఇంకా ఎన్ని రోజులు పడుతుందో తెలియని పరిస్థితి. విద్యార్థులు అధికంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు తక్కువగా ఉండటం.. విద్యార్థులు తక్కువ ఉన్న చోట ఉపాధ్యాయులు ఎక్కువ మంది ఉన్నారు. విద్యార్థులు ఎక్కువగా ఉండి ఒకరిద్దరు ఉపాధ్యాయులు ఉన్నచోట విద్యాబోధనలో ఇబ్బందులు ఎదురవుతుండగా, విద్యార్థులు తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువ మంది ఉన్న పాఠశాలల్లో ఉన్నవారికి పని లేకుండా పోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఖమ్మం ఖానాపురం హవేలి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వైరా మండలం అష్ణగుర్తి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య సున్నా ఉంటే.. అక్కడ ఉపాధ్యాయులు మాత్రం ముగ్గురు ఉండగా.. ఖమ్మం నగరంలోని ఇందిరా నగర్ పాఠశాలలో 429 మంది విద్యార్థులు ఉంటే కేవలం 17 మంది ఉపాధ్యాయులే ఉన్నారు. జిల్లాలో ఇలాంటి పాఠశాలు కొన్ని ఉన్నాయి. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల కారణంగా నెల రోజుల క్రితం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాల్సిన అధికారులు బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ పూర్తయినా సర్దుబాటు ప్రక్రియ ప్రారంభించకపోవటంతో కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక, మరికొన్ని పాఠశాలల్లో విద్యార్థులు లేక ఇబ్బందులు తప్పడం లేదు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఖమ్మం అదనపు కలెక్టర్, ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి శ్రీజ విద్యాశాఖ ఆదేశాలను తప్పనిసరిగా ఉపాధ్యాయులు పాటించాలని లేని పక్షంలో శాఖ పరమైన చర్యల తీసుకుంటారని తెలుస్తుంది.



ఖమ్మం ఇందిరానగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల

జిల్లాలో ఇలా..

జిల్లాలో మొత్తం 1,180 ప్రభుత్వ, జడ్పీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలున్నాయి. ఈ పాఠశాలలకు 5,801 మంది ఉపాధ్యాయులున్నారు. వీరిలో 4,420 మంది విధుల్లో ఉండగా రోజుకు సమారు 500 మందికి పైగా సెలవుల్లో ఉంటున్నారు. వివిధ పనుల్లో ఇతర ప్రాంతాలకు, దేశాలకు వెళ్లిన వారు 857 మంది దీర్ఘకాలిక సెలవుల్లో ఉన్నారు. విద్యార్థులు 66,303మంది ఉన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పది మంది విద్యార్థులుంటే ఒక ఉపాధ్యాయుడు, 11 నుంచి 60 మంది వరకు ఇద్దరు, 61 నుంచి 90 వరకు ముగ్గురు, 91 నుంచి 120 మంది వరకు నలుగురు, 121 నుంచి 150మంది వరకు అయిదుగురు, (మిగతా 6వ పేజీలో)

నగరాభివృద్ధికి..
మాస్టర్‌ప్లాన్




ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

- రాష్ట్రంలోని కార్పొరేషన్లకు ఆదర్శంగా ఖమ్మం అభివృద్ధి
- మంత్రి తుమ్మల సహకారంతో వేగంగా పనులు
- రూ.1200కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులకు ప్రతిపాదనలు
- ఆదాయం పెంచుకొనేందుకు సరికొత్త ప్రతిపాదనలు
- 'ఆంధ్రజ్యోతి'తో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం నగర సమగ్రాభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందించామని, రాష్ట్రంలో అన్ని కార్పొరేషన్ల కంటే ఖమ్మం కార్పొరేషన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయబోతున్నామని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నగరంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని, అనేక సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించి సత్వరం పనులయ్యేలా చొరవ తీసుకుంటున్నామని ఆమె గురువారం 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

ఆంధ్రజ్యోతి : నగర అభివృద్ధికి రూపొందించిన మాస్టర్‌ప్లాన్ ఎలా ఉండబోతోంది?

మేయర్ : ఖమ్మాన్ని రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లకు మోడల్‌గా నిలిపేలా అభివృద్ధి చేసేందుకు కొత్త మాస్టర్‌ప్లాన్ రూపొందించి.. ప్రజాభిప్రాయసేకరణకు అందుబాటులో ఉంచాం. కార్పొరేషన్ పరిధి పెంచడంతోపాటు, నగర సుందరీకరణ, శివారు కాలనీల అభివృద్ధి, కొత్తకాలనీలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ఇలా మాస్టర్‌ప్లాన్‌లో (మిగతా 6వ పేజీలో)



భద్రాచలం వద్ద నిలకడగా ప్రవహిస్తున్న గోదావరి

మూడో రోజూ అదే ఒరవడి

- స్వల్పంగా తగ్గుతున్న గోదావరి
- మొదటి ప్రమాద హెచ్చరిక ఉపసంహరణ
- ప్రస్తుతం 42.4 అడుగుల నీటిమట్టం

భద్రాచలం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా తగ్గుతోంది. గురువారం అర్ధరాత్రి 12 గంటలకు 43.4 అడుగులున్న నీటిమట్టం 4 గంటలకు 44 అడుగులకు చేరుకుంది. అక్కడ నుంచి 8 గంటల వరకు గోదావరి నీటిమట్టం నిలకడగా ఉంది. 9 గంటలకు 43.8 అడుగులకు తగ్గి, 12 గంటలకు 43.6 అడుగులు, 3 గంటలకు 43.3 అడుగులకు తగ్గింది. కాగా 4.51 గంటలకు 42.9 అడుగులకు తగ్గడంతో మొదటి ప్రమాద హెచ్చరికను భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఉపసంహరించారు. 6 గంటలకు 42.7 అడుగులకు తగ్గింది. కాగా రాత్రి 8 గంటలకు 42.6, 11 గంటలకు 42.4 అడుగుల వద్ద ప్రవాహం కొనసాగుతోంది. భద్రాచలం వద్ద గోదావరి తగ్గుతూ నిలకడగా ఉంటూ పెరిగి మళ్లీ తగ్గుతూ మళ్లీ నిలకడగా ఉంటూ మళ్లీ తగ్గుతోంది. ఈ విధంగా గోదావరి గత మూడు రోజులుగా దోబూచులాడుతుండటం గమనార్హం.

'సదరం'లో అవినీతి!

- ఒక్కో ధ్రువపత్రానికి రూ.50వేలు డిమాండ్
- సిబ్బందిపై వెల్లువెత్తిన ఆరోపణలు
- విచారణ నిర్వహించిన ఆస్పత్రి సూపరింటెండెంట్



ఆరోపణలపై విచారిస్తున్న వైద్యాధికారులు

ఖమ్మం కలెక్టరేట్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఆస్పత్రిలో ప్రతీ మంగళవారం నిర్వహించే సదరం క్యాంపుల్లో భారీగా అవినీతి చోటు చేసుకుంటోంది. సదరం విభాగంలో పనిచేసే సిబ్బంది.. బయట వ్యక్తులు కొందరితో కుమ్మక్కై ఒక్కో ధ్రువీకరణ పత్రానికి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. శాశ్వత పత్రానికి రూ.50వేలు, ఐదేళ్ల సర్టిఫికెట్‌కు రూ.30వేలు, మూడేళ్ల సర్టిఫికెట్‌కు రూ.20వేలు చొప్పున రేటు నిర్ణయించి మరీ దండుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అక్కడి సిబ్బందిని తొలగించినా.. దందా మాత్రం కొనసాగుతూనే ఉంది. ఇక్కడ పని చేయడానికి కాంట్రాక్టు సిబ్బంది ఆరాటపడుతున్నారంటే ఇక్కడ ఎంత చేతివాటం జరుగుతుందో అర్థమవుతోంది.

సదరం యూడీఐడీ ధ్రువీకరణ పత్రం కోసం ఇటీవలె నిర్వహించిన శిబిరానికి వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన గడ్డం శ్రీనివాసరావు హాజరయ్యారు. ఆయనకు నాలుగేళ్ల క్రితం పక్షవాతం రావడంతో అప్పట్లో సదరంలో దరఖాస్తు చేసుకోగా వైద్యులు పరీక్షించి 50శాతంతో మూడేళ్లకు ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేశారు. అది గడువు మీరడంతో రెన్యువల్ కోసం మళ్లీ దరఖాస్తు చేసుకుని క్యాంపునకు హాజరయ్యాడు. అయితే వైద్యులు పరీక్షించి 30శాతం ఇవ్వగా.. సదరంలో పనిచేస్తున్న ఉన్న కాంట్రాక్టు ఉద్యోగి రూ 50వేలు ఇస్తే మీకు శాశ్వత ధ్రువీకరణ పత్రాన్ని ఇస్తామని డబ్బులు అడిగినట్టు బాధితుడు ఆరోపిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం జిల్లా ఆస్పత్రి సూపరిన్‌టెండెంట్ డాక్టర్ నరేందర్‌కు బాధితుడు గడ్డం శ్రీనివాసరావు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

విచారణలో.. వాస్తవం..!

బాధితుడు గడ్డం శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరోజు క్యాంపులో ఏ వైద్యులు తనని పరీక్షించారనే విషయంపై సూపరింటెండెంట్ విచారణ నిర్వహించారు. తొలుత ఆ బాధితుడు అర్హుడా కాదా అనే విషయమై జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ ఎస్.రాంప్రసాద్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. బాధితుడు వాస్తవంగా సదరం ధ్రువీకరణకు 50శాతంతో అర్హుడని తేల్చారు. ఆ తర్వాత ఆ ధ్రువీకరణ పత్రం కోసం డబ్బులు అడిగిన వ్యక్తిపై విచారించారు. సదరం విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది చేతివాటానికి అలవాటు పడి వైద్యులు వైకల్య శాతాన్ని అంచనా వేసిన తర్వాత అక్కడి సెల్ నెంబర్ ఆధారంగా వారికి కాల్ చేసి సదరం ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేస్తామని, అందుకు డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తున్నట్టు ప్రచారంలో ఉంది. అంతే కాదు రిజెక్టు చేసిన వారికి కూడా కాల్ చేసి మీకు ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేస్తామని డబ్బులు లాగుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో విచారణ నిర్వహించిన సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ సిబ్బందిని హెచ్చరించినట్టు సమాచారం. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం సిబ్బంది డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అయితే ప్రతీ వారం సదరం క్యాంపుల్లో కొందరు ఇలా మధ్యవర్తులు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణల నేపథ్యంలో ఆస్పత్రి సూపరింటెండెంటే.. ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు ఆయన విలేకరులకు తెలిపారు.



మార్కెట్ నిర్మాణ పనులకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్

మోడల్ మార్కెట్‌లో మోసాలకు తావివ్వొద్దు

- కొత్త టెక్నాలజీతో రైతులకు సేవలందించండి
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

5

'పేట' ఫ్యాక్టరీలో పేరుకుపోయిన పామాయిల్ గెలలు

- క్రషింగ్‌కు మించి వస్తున్న గెలలు.. బూజు పడుతున్న వైనం
- దిగుమతుల ఆలస్యం పట్ల రైతుల ఆగ్రహం
- ఆందోళన చెందొద్దన్న ఫ్యాక్టరీ మేనేజర్
- రెండురోజుల పాటు అప్పారావుపేట ఫ్యాక్టరీకి గెలల తరలింపు

5



కేంద్రమంత్రి పెమ్మసానిని కలిసిన మంత్రి తుమ్మల

- పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి
- డ్రైయినేజీలకు రూ.110కోట్లు ఇవ్వాలని కోరిన మంత్రి

ఖమ్మం, సెప్టెంబరు4 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వరుసగా కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారానికి, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలంటూ వినతిపత్రాలు అందిస్తున్నారు. గురువారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసిన తుమ్మల ఖమ్మం నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రఘునాథపాలెం మండలంలో గిరిజనతండాలు అధికంగా ఉన్నాయని, తండాల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షాకాలంలో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంటువ్యాధుల బారిన పడుతున్నారని వివరించారు. జిల్లా పంచాయతీరాజ్, ఇంజనీరింగ్‌శాఖ రూపొందించిన రూ.110కోట్ల సిమెంట్ డ్రెయినేజీ నెట్‌వర్క్ కోసం రూపొందించిన అంచనాల నివేదికను కేంద్రమంత్రికి అందించిన తుమ్మల రూ.110కోట్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే మున్నేరులో కలిసే వ్యర్థజలాలను శుద్ధి చేసి వదిలే విధంగా ఎస్టీపీ ఏర్పాటుకు చేసిన ప్రతిపాదనలు అందించారు. రఘునాథపాలెం మండలంలోని 37గ్రామాల్లోని గిరిజన తండాల్లో పారిశుధ్య పరిస్థితులు ప్రాజెక్టు ద్వారా మెరుగుపడతాయని తెలిపారు. గ్రామీణ రహదారుల అనుసంధాన ప్రాజెక్టు కింద సత్వరం నిధులు మంజూరుచేయాలని కోరారు.



కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందిస్తున్న మంత్రి తుమ్మల



శ్రీనివాస్



సునంద



సుధాకర్

ఉత్తములు వీరే..

- రాష్ట్ర ఉత్తమ అధ్యాపకులుగా సునంద, శ్రీనివాస్
- ఉత్తమ ఉపాధ్యాయుడిగా సుధాకర్ ఎంపిక
- నేడు జిల్లా ఉత్తమ టీచర్ల వివరాల వెల్లడి

ఖమ్మంఖానాపురంహవేలి/కల్లూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన పలువురు అధ్యాపకులు, ఉపాధ్యాయులను విద్యాశాఖ 'ఉత్తమ' అవార్డులకు ఎంపిక చేసింది. 2025 ఉత్తమ అధ్యాపకులుగా ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు జువాలజీ విభాగాధిపతి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.సునంద, కామర్స్ విభాగం నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ డి.శ్రీనివాస్‌ను ఎంపిక చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహమద్ జాకీరుల్లా తెలిపారు. ఇక రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఖమ్మం జిల్లా కల్లూరు మండలం చెన్నూరు ప్రాథమిక పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ ఎంపికయ్యారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనంపై తిరుగుతూ పిల్లలను బడిచేర్పించటంలో సుధాకర్ విశేష కృషి చేశారు. విద్యాబోధనలో నూతన విధానాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. సామాజిక మాధ్యమాన్ని వినియోగించటం విద్యాభివృద్ధికి కీలక కృషి చేస్తున్నారు. పాఠాలను నాటికల రూపంలో మ్యార్చి పిల్లల్లో ఆసక్తి పెంచటం, పలు సందర్భాల్లో అనేక అంశాలపై అవగాహనా యాత్రలు నిర్వహిస్తూ సమాజాన్ని జాగృతం చేయడం తదితర కార్యక్రమాలు చేయటం ద్వారా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. సుధాకర్‌ను ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి పి.నివేదిత, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు. ఇక జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై వారి వివరాలకు శుక్రవారం జరిగే కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రకటించనున్నారు.

నిబద్ధతతో పనిచేయాలి

- ఎంపికైన గ్రామపాలన అధికారుల ఆప్షన్ ఫారాల స్వీకరణ
- జీపీవోలతో అదనపు కలెక్టర్ సమావేశం

4

నేటినుంచి మూడు రోజులు మార్కెట్‌కు సెలవులు

వినాయక నిమజ్జన ఊరేగింపులో అపశ్రుతి

- ట్రాక్టర్ పైనుంచి జారిపడి యువకుడి మృతి
- వేంసూరు మండలంలో ఘటన

5

6న మద్యం దుకాణాలు, బార్లు బంద్

సీపీ సునీల్‌దత్



నిమజ్జనానికి విస్తృత ఏర్పాట్లు

గణేష్ నవరాత్రులు శుక్రవారంతో ముగియనుండగా శనివారం ఖమ్మం నగరంలో శోభాయాత్ర అట్టహాసంగా జరగనుంది. అలాగే నగరంలోని వేలాది విగ్రహాలను నిమజ్జన నిమిత్తం మున్నేటికి తీసుకురానున్న నేపథ్యంలో మున్నేటి వద్ద కార్పొరేషన్ అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో మున్నేరు బ్రిడ్జి, ఘాట్ల వద్ద ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేశారు.

యూరియా కోసం వామపక్షాల ఆందోళన



ఇల్లెందురూరల్,సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి):రైతులకు సరిపడ యూరియా అందించాలని డిమాండ్ చేస్తు గురువారం ఇల్లెందు వ్యవసాయశాఖ కార్యాలయం ముందు వామపక్షాల ఆద్వర్యంలో ఆందోళన చేశారు. పంటలను కాపాడుకోవాడానికి రైతులు యూరియా కోసం తిప్పలు పడుతున్న ప్రభుత్వం రైతులకు సరఫర చేయడంలో వైఫల్యం చెందిందని వామపక్షాల నాయకులు ఆరోపించారు. తక్షణమే రైతులందరికి యూరియా అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం, న్యూడెమోక్రసి సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు చంద్ర అరుణ, నాయుని రాజు, ఆర్ఎస్‌సీ బోసు, తుపాకుల నాగేశ్వరావు, రాసుద్దిన్, ఆలేటి కిరణ్, సారంగపాణి,తాళ్లురి కృష్ణ, బుర్ర వెంకన్న, శ్రీరాం రోటయ్య, సీతారాములు, సదయ్య, గాంధీ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

ఖమ్మం మార్కెట్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌కు వరుసగా మూడు రోజులు సెలవులు ఉన్నట్లు మార్కెట్ సెక్రెటరీ ప్రవీణ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5న శుక్రవారం మిలాద్-ఉన్-నబీ పండుగను పురస్కరించకొని 6, 7 తేదీలు శని, ఆదివారాలు వారాంతపు సెలవుల సందర్భంగా వరుసగా మూడు రోజులు సెలవు ఉన్నట్లు ఆయన తెలిపారు. మార్కెట్‌లో తిరిగి ఈనెల 8న సోమవారం యథావిధిగా క్రయ, విక్రయాలు ఉంటాయని ఆయన తెలిపారు. రైతులు సెలవుల విషయాన్ని గ్రహించాలని కోరారు.

సింగరేణి డైరెక్టర్‌ను కలిసిన ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎంగా నియమితులైన తిరుమలరావును గురువారం ప్రధాన కార్యాలయంలో ఐఎన్‌టీయూసీ ప్రతినిధి బృందం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన తిరుమలరావు మరిన్ని ఉన్నత పదవులను ఆకాంక్షించాలని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ ఉపాధ్యక్షులు త్యాగరాజన్ కోరారు.

నిబద్ధతతో పనిచేయాలి

- ఎంపికైన గ్రామపాలన అధికారుల ఆప్షన్ ఫారాల స్వీకరణ
- జీపీవోలతో అదనపు కలెక్టర్ సమావేశం



కేక్ కట్ చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

ఖమ్మం కలెక్టరేట్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగం అనేది సేవచేసేందుకు మంచి అవకాశం.. వచ్చిన అవకాశాన్ని నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఆయన సమావేశం నిర్వహించి, ఆప్షన్ ఫారాలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందని, ఇటీవల నిర్వహించిన పరీక్షలో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నట్లు తెలిపారు. 3 ఏళ్ల తర్వాత మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో వీఆర్వో, వీఆర్ఏలు రావడం జరుగుతుందన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాల్సి ఉండేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామీణ ప్రాంతం నుంచి మరోసారి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందఅన్నారు. వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరపున గ్రామీణ ప్రాంతాల్లో వీఆర్వో బాధ్యతతో పనిచేసే వారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో అప్పగిస్తోందని, అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామపాలన అధికారులకు (జీపీవో) అవసరమైన శిక్షణ కూడా అందిస్తామని అన్నారు. శుక్రవారం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న తర్వాత 15 రోజులలో విధులలో చేరాలన్నారు. శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తర్వులేఖలు తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుంచి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, డీఆర్వో ఎంపికైన గ్రామపాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కారుమంచి శ్రీనివాసరావు, జిల్లా క్రీడా అధికారి, రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తుంబూరు సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆ గర్భిణి ప్రాణం నిలిపారు

- నాటువైద్యుడిని ఆశ్రయించిన గిరిజన మహిళ
- జ్వరం, కామెర్లకు పసరుమందు తీసుకోవడంతో పరిస్థితి విషమం
- భద్రాద్రి ఏరియా వైద్యశాలలో చేరిక
- ప్రభుత్వ వైద్యుల కృషితో తల్లి క్షేమం, మృత పిండం తొలగింపు



కోలుకున్న భవానితో ఏరియా వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది

భద్రాచలం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నాటువైద్యుడి వైద్యం వికటించడంతో విషమంగా ఉన్న భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం రాజుపేట గ్రామానికి చెందిన ఓ నిండు గర్భిణి భద్రాచలం ఏరియా వైద్యశాల వైద్యులు సకాలంలో మెరుగైన వైద్యం అందించడంతో పాటు అప్పటికే ఆమె కడుపులో ఉన్న మృతపిండాన్ని వైద్యులు తొలగించగా ప్రస్తుతం ఆమె ఆరోగ్యం కుదుటపడింది. దీంతో ఐటీడీఏ పీవో బి.రాహుల్, వైద్యాధికారులు ఏరియా వైద్యశాల వైద్యులను అభినందించారు. దుమ్ముగూడెం మండలం రాజుపేట గ్రామానికి చెందిన గర్భవతి అయిన ఉబ్బా భవాని కామెర్ల బారిన పడి కొద్దిరోజుల క్రితం నాటువైద్యుడి వద్ద పసరు మందు తీసుకోవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లింది. దీంతో ఆగస్టు 20న ఆమెను కుటుంబ సభ్యులు భద్రాచలం ఏరియా వైద్యశాలకు తీసుకొచ్చారు. ఎనిమిది నెలల గర్భవతి కావడంతో ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఇచ్చిన ఆదేశాలతో భవాని వైద్యం విషయంలో డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మి, అదనపు డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఆర్‌పీ చైతన్య పర్యవేక్షణలో 15రోజుల పాటు ప్రత్యేక వైద్యసేవలందించారు. ఈ క్రమంలో నాలుగు బ్యాగుల రక్తం ఎక్కించారు. కానీ ఆమె కడుపులో పెరుగుతున్న ఎనిమిది నెలల పిండం మృతి చెందడంతో వైద్యులు సాధారణ ప్రసవం ద్వారా తొలగించారు. భవాని కోలుకోవడంతో అటు ఆమె కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు వైద్యులు, అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి

- సింగరేణి డైరెక్టర్ (పా) గౌతం పోట్రు
- రెవెన్యూ, సింగరేణి అధికారులతో సమీక్ష



సమీక్ష నిర్వహిస్తున్న డైరెక్టర్ (పా), కలెక్టర్

కొత్తగూడెం టౌన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో నూతన ప్రాజెక్టుల ఏర్పాటు కోసం భూసేకరణ పనులను వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు కోరారు. నూతన ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. గురువారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తోపాటు రెవెన్యూ, ఫారెస్ట్, సింగరేణి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డైరెక్టర్ (పా) గౌతమ్‌పోట్రు, కలెక్టర్ పాటిల్ మాట్లాడుతూ బొగ్గు ప్రాజెక్టుల నిర్వహణ కోసం అటవీ, అటవీయేతర భూములు అవసర ప్రాతిపదికన కోసం భూసేకరణ చేపట్టాలన్నారు. భూసేకరణకు అడ్డంకులు ఏర్పడకుండ అధికారులతో చర్చించ సజావుగా సాగేవిధంగా సింగరేణి చర్యలు తీసుకుంటుందన్నారు. సింగరేణి పరిధిలోని ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాల్లో భూముల అవసరాలను వివరించారు. భూసేకరణకు ఏర్పడుతున్న ఇబ్బందులను చర్చించారు. సమస్యలు తలెత్తకుండ పనులు సజావుగా జరిగే విధంగా అవసరమైన చర్యలుచేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లు, కొత్తగూడెం డీఎఫ్‌వో కృష్ణగౌడ్, ఆర్డీవో మధు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుమా, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు, ఇల్లెందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య, ఎస్టేట్ డీజీఎం ఈర్యాతోపాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎఫ్‌బీవో విజయలక్ష్మిపై గొత్తికోయల దాడి

- ఆలస్యంగా ఘటన వెలుగులోకి
- పోలీసులకు ఫిర్యాదు
- ఐదుగురిపై కేసు నమోదు



ఎఫ్‌బీవో విజయలక్ష్మి

జూలూరుపాడు, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని పాపకొల్లు బీట్-బి ఎఫ్‌బీఓగా విధులు నిర్వహిస్తున్న కొలిచలం విజయలక్ష్మీపై కొందరు దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. సదరు ఉద్యోగిని ఫిర్యాదు చేయటంతో పోలీసులు గురువారం రాత్రి ఈ సంఘటనలో ఐదుగురిపై కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గత నెల 29న పాపకొల్లు బీట్-బీ పరిధిలో గల రాసగాని గుట్ట కంపార్ట్మెంట్ 31 ప్రాంతంలో బీట్ ఆఫీసర్ విజయలక్ష్మీ, ప్లాంటేషన్ వాచర్ తేజవత్ రాములు కలసి ఉదయం 11గంటల సమయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఆ ప్రాంతంలో కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు మారుజాతి మొక్కలను నరికివేసి ఉండటాన్ని ఆమె గమనించారు. ఆ ప్రదేశం ఫారెస్ట్ కవర్‌రెంజ్ పాయింట్ కావడంతో పై అధికారుల ఆదేశాల మేరకు ఆ ప్రదేశంలో మొక్కలను నాటాల్సి వుంది. దీంతో సదరు ఉద్యోగిని, వాచర్లు ఇద్దరు కలసి మొక్కలు నాటుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మండలంలోని ఎలకలొడ్డు గ్రామానికి చెందిన మడి సీతారాములు, మడి ప్రవీణ్, మడి ముత్తమ్మ అక్కడికి వచ్చి ఈ ప్రదేశంలో మొక్కలు నాటడానికి వీలులేదని, ఈ ప్రాంతంలో గొత్తికోయలు చెట్లను నరికి సాగు చేసుకుంటారని, మీరు అడ్డుకుంటే మీ సంగతి చూస్తాం, మిమ్మల్ని చంపుతాం అంటూ బెదిరించి భయభ్రాంతులకు గురిచేశారు. మొక్కలు నాటకుండా అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారు. ఈ క్రమంలో పక్కనే ఉన్న గొత్తికోయ మహిళ మడవి హీడిమాను వారు రెచ్చగొట్టి ఎఫ్‌బీవోపై దాడికి ఉసిగొలిపారు. సదరు గొత్తికోయ మహిళ రాయితో ఎఫ్‌బీవో విజయలక్ష్మీపై దాడి చేసి జుట్టిపట్టి కిందపడేసింది. వాచర్ తేజావత్ రాము వీడియో తీస్తుండగా వారు నలుగురు వాగు దాటి పారిపోయారు. కొద్దిసేపటి తర్వాత ఎలకలొడ్డుకు చెందిన బచ్చల నర్సమ్మ అనే మహిళ అక్కడకి వచ్చి దురుసుగా ప్రవర్తించి అసభ్య పదజాలంతో దూషించింది. అటవీశాఖ అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి రూ.15వేల విలువ చేసే చెట్లను నరికి పత్తి పంట సాగుచేశారని, అనుమతి లేకుండా పంట ఎందుకు సాగు చేశారని ప్రశ్నించినందకు, విధులుకు ఆ టంకం కలిగించి తనపై దాడికి పాల్పడ్డారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. దీంతో మడి సీతారాములు, మడి ప్రవీణ్, మడి ముత్తమ్మ, మడవి హీడిమా, నర్సమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాదావత్ రవి తెలిపారు. ఇదిలా వుండగా అంతకు ముందు ఎఫ్ఆర్ఓ ప్రసాద్‌రావుతో కలసి ఎస్సై ఎలకలొడ్డు గ్రామాన్ని సందర్శించి విచారణ నిర్వహించారు. సంఘటన జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు.

ప్రమాదంలో కల్లూరు పెద్ద చెరువు కట్ట

- వర్షాలకు కోతకు గురైన కట్ట పైభాగం
- పట్టించుకోని అధికారులు..
- ఆందోళనలో రైతులు..



కోతకు గురైన ప్రదేశాన్ని చూపిస్తున్న సీపీఐ నాయకుడు దయాకర్

కల్లూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కల్లూరు ప్రధాన జలసిరిగా ప్రాధన్యత పొందిన పెద్దచెరువు కట్ట పైభాగం వేర్వేరు ప్రదేశాల్లో కోతకు గురైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కట్ట పైభాగం అంచున మట్టి జారి కోత పడింది. దీంతో కట్ట కోతకు గురైన ప్రదేశాల్లో చిన్నపాటి రంధ్రం పడి ఆయిల్ ఇంజన్ ధారలా నీరు వృధాగా పోతోంది. ఇంత జరిగిన జలవనరులశాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రసాయిలో ఏమాత్రం స్పందించని పరిస్థితి. ఈ చెరువు పరిధిలో సుమారు 2 వేల ఎకరాల వ్యవసాయ భూములు సాగువుతున్నాయి. అలాగే ఈ చెరువుకు పది గొలుసు కట్టు చెరువులు అనుసంధానంగా ఆధారపడి ఉన్నాయి. ఏడాదిలో ఈ చెరువు పరిధిలో రెండు సీజన్లలో పంటలు పండుతాయి. అలాగే మంచినీటి వనరుగా పరిసర గ్రామాలకు ఈ చెరువే ఆధారం. ఏపీ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2005లో భారీ వరదనీటి ప్రవాహానికి కట్ట పైభాగం గండి పడింది. నాడు మాజీ సీఎం నారా చంద్రబాబు కూడా ఈ చెరువు కట్టపై పడిన గండిని సందర్శించి పరిశీలించిన ఘటన ఈ ప్రాంత ప్రజలకు విదితమే. అప్పట్లో అధికారులు ఆ గండిని పూడ్చేశారు. ఆ తరువాత కాలంలో చెరువు కట్టపై గ్రావెల్ పోసి పటిష్టంగా చేశారు. కాల క్రమంలో ఈ చెరువు కట్ట పైభాగం కల్లూరు టు లక్ష్మీపురం, కొత్తబోడెమల్లే గ్రామాల ప్రజలకు, రైతులకు ప్రధాన రహదారిగా మారింది. ఇంత ప్రాధన్యత గల ఈ చెరువు కట్ట పైభాగం భారీ వర్షాలకు రెండు చోట్ల కట్ట కోతకు గురైనా సంబంధిత అధికారుల దృష్టికి రాకపోవటం విడ్డూరంగా ఉంది. ఇలా వర్షాలకు కట్ట పైభాగం మరింత కోతకు గురైతే ప్రమాదం తీవ్రతతో అధిక మొత్తంలో నష్టం వాటిల్లే అవకాశం ఉందని పలువురు రైతులు అభిప్రాయ పడుతున్నారు. ఈ సమాచారం అందుకున్న మండల సీపీఐ కార్యదర్శి దమాల దయాకర్ సదరు చెరువుకట్ట పైభాగం దెబ్బతిన్న ప్రదేశాలను పరిశీలించారు. తక్షణ అధికారులు స్పదించి చెరువు కట్ట కోతకు గురైన ప్రదేశాల్లో మరమ్మతులు చేయించాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

కట్టపై రహదారి విస్తీర్ణం పెంచాలి

కల్లూరు పెద్దచెరువు కట్ట పైభాగం ప్రధాన రహదారిగా మారింది. పలు గామాల ప్రజలకు. ఆయుకట్టు రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంది. కాల క్రమంలో ఈ రహదారి పెరుగుతున్న జనాభాకు నిత్యం రద్దిగా మారింది. దీంతో ప్రస్తుతం చెరువు కట్ట పైభాగం ఉన్న రహదారి ఇరువైపుల విస్తీర్ణం పెంచాల్సిన అవసరం ఉంది. గతంలో ఈ చెరువు కట్ట ప్రదేశాన్ని పార్కులా ఏర్పాటు చేస్తూ పర్యాటక కేంద్రంగా చేయాలిని అధికారులు పరిశీలించారు. ఈ పరిస్థితి దృష్ట్యా కోతకు గురైన చోట పటిష్టమైన మరమ్మతులతోపాటుగా కట్ట పైభాగం ఇరువైపుల విస్తీర్ణం కూడా పెంచితే ప్రజలకు మేలు జరుగుతుంది.

వరదనీటికి కొట్టుకుపోయిన చప్టా



గరికపాడు వద్ద వైరా నదిలో చప్టా కొట్టుకుపోయి గొయ్యి ఏర్పడిన దృశ్యం

వైరా, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గరికపాడు గ్రామానికి సమీపంలో వైరా నదిపై ఉన్న చెక్‌డ్యాం ముందు భాగంలోని చప్టా వరదలకు కొట్టుకుపోయింది. చప్టా రెండువైపులా భారీ గోతులు ఏర్పడ్డాయి. దాంతో గరికపాడు-ఖానాపురం గ్రామాల మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. ఈ వానాకాలంలో జూలై 15నుంచి వైరా రిజర్వాయర్ నీటి మట్టాన్ని దాటి ఐదు అలుగుల ద్వారా వరద నీరు నదిలోకి పొంగి ప్రవహిస్తుంది. వైరా నది నీటి పరవళ్ల తొక్కుతోంది. అయితే ఈ వరదనీటికి గరికపాడు వద్ద వైరా నదిపై నిర్మించిన చెక్‌డ్యాం ముందుభాగంలోని చప్టాకు రెండువైపులా కోతకు గురై పది అడుగుల లోతులో గుంతలేర్పడ్డాయి. నాలుగేళ్ల కిందట దాదాపు రూ.నాలుగుకోట్ల నిధులతో చెక్‌డ్యాంను నిర్మించారు. ఆ తర్వాత గరికపాడు-ఖానాపురం గ్రామాల మధ్య రాకపోకల కోసం చెక్‌డ్యాం ముందుభాగంలో చప్టాను నిర్మించారు. ఈ చప్టాను వైరా నదిలో రెండువైపులా గట్ల అంచుల వరకు నిర్మించలేదు. కేవలం చెక్‌డ్యాం భాగం వరకే ఈ చప్టాను నిర్మించి రెండువైపులా వదిలేశారు. ఈ చప్టాను రెండువైపులా గట్ల అంచు వరకు నిర్మించే విషయంలో సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించారు. ఫలితంగా వరదలతో చెప్టాకు రెండు వైపులా 10నుంచి 15అడుగుల పొడవు అంతే లోతులో కోతకు గురై గోతులేర్పడ్డాయి. వరదలు తగ్గిన తర్వాత రైతులు, ఈ గ్రామాల మధ్య ప్రజలు ఎవరైనా చప్టా పైనుంచి వెళ్లేందుకు ప్రయత్నిస్తే కోతకు గురైన భారీ గుంతల్లో పడి మృత్యువాతపడే ప్రమాదం కూడా ఉంది. ఇప్పటికైనా నీటిపారుదలశాఖ అధికారులు ముందు జాగ్రత్తగా చప్టాకు రెండువైపులా గోతుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. అలాగే వరద తగ్గుముఖం పట్టిన తర్వాత ఈ భారీ గోతుల స్థానంలో నది రెండువైపులా గట్ల అంచుల వరకు సిమెంట్ కాంక్రీట్‌తో చప్టాను నిర్మించి రాకపోకలు పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం: ఐటీడీఏ పీవో



మొక్కలు నాటుతున్న ఐటీడీఏ పీవో

భద్రాచలం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయమని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. భద్రాచలంలో గురువారం స్థానిక సెయింట్‌పాల్స్ లూథరన్ పాఠశాల, గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమాన్ని పీవో రాహుల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించిన వారవముతామని అన్నారు. ఇందుకు ప్రభుత్వ బాధ్యతతో పాటు స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్‌పాల్స్ పాఠశాల కరస్పాండెంట్ అబ్రహం, తిప్పన సిద్దులు, గ్రీన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు చిట్టి లలిత, కోఆర్డినేటరు పామరాజు తిరుమలరావు, కోశాధికారి పూసం రవికుమారి, బొలిశెట్టి రంగారావు, పల్లింటి దేశప్ప, కురిచేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీడ్ కలెక్షన్ చాలెంజ్ 2025లో 20 ఉత్తమ పాఠశాలలు

- గురు పూజోత్సవం సందర్భంగా సన్మానం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది మండల స్థాయిలో నిర్వహించిన సీడ్ కలెక్షన్ చాలెంజ్ పోటీల్లో పాల్గొన్న పాఠశాలలో 20 పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా ఎంపిక చేశారు. వీరికి శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఐడీఓసీలో జరిగే గురుపూజోత్సవంలో సన్మానించనున్నారు. మధ్యాహ్నం 3గంటలకు రావాల్సిందిగా డీఈఓ బి. నాగలక్ష్మి తెలిపారు.

ఎంపికైన పాఠశాలలు..

ఎంపీపీ లక్ష్మీపురం (ఆళ్లపల్లి), జడ్పీహెచ్ఎస్ ఎర్రగుంట (అన్నపురెడ్డిపల్లి), పీఎస్ నెల్లిపాకబంజరు (అశ్వాపురం) ఎంపీ మామిళ్లవారిగూడెం (అశ్వారావుపేట), జిల్లా పరిషత్ భద్రాచలం (భద్రాచలం), ఎంపీ పోలవరం (బూర్గంపాడు), ఎంపీ అంబేద్కర్‌కాలనీ (చంద్రుగొండ), జిల్లా పరిషత్ చిన మడిసిలేరు (చర్ల), ఎంపీ దిబ్బగూడెం (దమ్మపేట), ఎపీ రామచంద్రాపురం (దుమ్ముగూడెం), జిల్లా పరిషత్ గుండాల (గుండాల), ఎంపీ మాదిగప్రోలు (లక్ష్మిదేవిపల్లి), జిల్లా పరిషత్ జూలూరుపాడు (జూలూరుపాడు), ఎంపీ రేగళ్ల (కరకగూడెం),పీఎం శ్రీ జీహెచ్ఎస్ కూలీలైన్ (కొత్తగూడెం), జిల్లా పరిషత్ సాంబాయిగూడెం (మణుగూరు), ఎంపీపీ సుబ్బన్నపల్లి (ములకలపల్లి), జిల్లా పరిషత్ పాల్వంచ (పాల్వంచ), జిల్లా పరిషత్ సుజాతనగర్ (సుజాతనగర్), ఎంపీముత్తారపుకట్ట (ఇల్లెందు) పైన ఎంపికైన పాఠశాలలు శుక్రవారం కలెక్టరేట్‌కు హజరుకావాలని డీఈఓ తెలిపారు.

ఇరుకు వంతెనకు మోక్షమెన్నడో?




వైరా నదిపై శిథిలావస్థలో ఉన్న ఇరుకు వంతెన

వైరా, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): జాతీయ ప్రధాన రహదారిలో వైరా నదిపై శిథిలావస్థకు చేరుకున్న ఇరుకు వంతెనకు మోక్షం ఎన్నడు సిద్ధిస్తుందోనని వేలాది వాహనచోదకులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఖమ్మంజిల్లా నుంచి కీలకశాఖల్లో ముగ్గురు మంత్రులున్నప్పటికీ నిత్యం నరక యాతన చూపుతున్న ఈ వంతెన గురించి పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మూడున్నర దశాబ్దాల కిందట రాష్ట్రీయ ప్రధాన రహదారిగా ఉన్న వైరా నదిపై కేవలం రూ.90లక్షలతోనే ఈ హైలెవల్ వంతెనను నిర్మించారు. కొన్నేళ్ల కిందట ఇది జాతీయ ప్రధాన రహదారిగా మారింది. ఈ వంతెన నిర్మాణ సమయంలో ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు రోజుకు మూడ్నాలుగువేలు మాత్రమే సాగేవి. ఇప్పుడు ఆ వాహనాల రాకపోకల సంఖ్య రోజుకు పదిరెట్లకు పెరిగింది. అయినప్పటికీ మరో కొంత వంతెన నిర్మించే ఆలోచన ఇంతవరకు చేపట్టలేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు ఈ జాతీయ ప్రధాన రహదారి కీలకంగా ఉంది. వందటన్నులకుపైగా బరువు కలిగిన భారీ వాహనాలు కూడా ఈ వంతెన పైనుంచే రాకపోకలు కొనసాగిస్తున్నాయి. 2002 సమయంలో మాత్రమే దేవరపల్లి నుంచి వరంగల్ మీదుగా ఏడుమీటర్లుగా ఉన్న రోడ్డును పది మీటర్లుగా వెడల్పు చేసి అభివృద్ధి చేశారు. ఆ సమయంలో కూడా వైరా నదిపై మరో వంతెన నిర్మాణం చేపట్టలేదు. 1990-91 ప్రాంతంలో అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేసి నిర్మించిన ఈ ఇరుకు వంతెనే దిక్కుగా ఉంది. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో కనీసం ఒక వ్యక్తి నడిచి వెళ్లే అవకాశం కూడా లేదు. అంత ఇరుకుగా ఈ వంతెన ఉంది. వంతెనకు ఒకవైపు అప్రోచ్ రోడ్డు మూలమలుపుతో అత్యంత ప్రమాదకరంగా ఉంది. మూడునెలల కిందట ఇక్కడ భారీ ప్రమాదం జరిగి ఒక కారు, లారీ 20అడుగుల లోతులోని వైరా నదిలో పల్టీకొట్టాయి. లారీ డ్రైవర్ మృతిచెందగా కారులోని ప్రయాణీకులు మాత్రం స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు. ఆసమయంలో ఆరేడు గంటలు ట్రాఫిక్ స్తంభించిపోయింది. సుదూర ప్రాంతాలకు వెళ్లే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం ఒక ఆర్టీసీ బస్సు లారీని ఇరుకు వంతెనపైన ఢీకొట్టిన ప్రమాద సమయంలో సాయంత్రం మూడు గంటల నుంచి రాత్రి పదిగంటల వరకు దాదాపు ఏడెనిమిది గంటలు ట్రాఫిక్ స్తంభించిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇక్కడ ప్రమాదాలు, గంటలకొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోవడం నిత్యకృత్యమైంది. ఈ వంతెన పక్కన కొత్త వంతెన నిర్మాణానికి నేషనల్ హైవే అథార్టీ అధికారులు పంపించిన ప్రతిపాదనలకు మోక్షం లేకుండా పోయింది. ఇప్పటికైనా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఈ నిధుల మంజూరుకు కృషిచేసి మరో వంతెనను త్వరితగతిన నిర్మించేలా చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

పనిచేయని సీటీ యంత్రం

- ఇబ్బందులు పడుతున్న రోగులు
- అందుబాటులోకి తీసుకురావాలని వినతి



ఖమ్మం కలెక్టరేట్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మం జిల్లా జనరల్ ఆస్పత్రిలో సీటీ స్కానింగ్ మిషన్ మూలనపడింది. గత రెండు రోజుల క్రితం యంత్రానికి ఉన్న కేబుల్ తెగిపోవడంతో వాటి సేవలు నిలిచిపోయాయి. ఇప్పటి వరకు సిబ్బంది లేక ఇబ్బందులు పడిన సీటీ స్కానింగ్ మిషన్ ప్రస్తుతం సాంకేతిక లోపంతో మూలనపడినట్లైంది. ఖమ్మంతో పాటు కృష్ణా, సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలల నుంచి అనేక మంది రోగులు రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులు చికిత్స కోసం ఖమ్మం జనరల్ ఆస్పత్రికి వస్తుంటారు. వారికి అత్యవసర సమయంలో స్కానింగ్ చేయాల్సి ఉంటుంది. సీటీ స్కానింగ్ యంత్రం మూలనపడడంతో అత్యవసర సమయంలో రోగులు ప్రైవేటుకు వెళ్లాల్సి వస్తోంది. బయటి రోగులతో పాటు ఆస్పత్రిలో ఉండి చికిత్సలు పొందే రోగులకు కూడా సీటీ స్కానింగ్ అవసరం ఉంటుంది. ఇప్పటి వరకు స్కానింగ్ యంత్రం దగ్గర మాత్రం ఒక్కరే విధులు నిర్వహిస్తు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ప్రత్యామ్నాయంగా మరో నిపుణులు కూడా అందుబాటులో లేకపోవడంతో ఆ రోగికి ఇచ్చే నివేదికలు సైతం సకాలంలో అందడం లేదు. స్కానింగ్‌కు ప్రతి రోజు కనీసం 40 నుంచి 50 స్కానింగ్‌లు తీస్తున్నారు. ఉదయం రాత్రి, ఇంకా అత్యవసర సమయంలోనూ ఇది అందుబాటులో ఉండాల్సి ఉంది. రేడియాలజీ నిపుణులు కూడా లేరు. కేవలం ఎస్సార్‌లు మాత్రమే నివేదికలను అందిస్తున్నారు. సీటీస్కాన్, అల్ట్రా స్కాన్, ఎక్స్‌రే, టిఫా స్కానింగ్‌కు ఒక్కరంటే ఒక్కరు కూడా రేడియాలజిస్ట్ లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా జిల్లా ఆస్పత్రి అధికారులు సీటీ స్కానింగ్ మిషన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి, రేడియాలజిస్ట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

గురు దేవో భవ..

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

ఉమ్మడి జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానానికి ఏర్పాట్లు



ఖమ్మం ఖానాపురంహవేలి / కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి) : మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లి, తండ్రి తర్వాత స్థానం గురువుదే.. అజ్ఞానమనే చీకటిని తొలగిస్తాడు కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయింది. అంతటి ఉపాధ్యాయ వృత్తికి అపారమైన గౌరవాన్ని తెచ్చిపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమిళనాడులోని తిరుత్తణిలో 1888 వ సంవత్సరం సెప్టెంబర్ 5న జన్మించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వంలో పలు కీలక బాధ్యతలు నిర్వహించిన రాధాకృష్ణన్ విద్యారంగంలో పలు నిర్ణయాత్మక సంస్కరణలకు మార్గదర్శకులయ్యారు. తన అనిర్వచనీయమైన సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక భారతరత్న పురస్కారం ఆయన్ను వరించింది. 1962లో అత్యున్నతమైన రాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. తాను చేపట్టిన రంగంలో అద్వితీయ ప్రతిభను కనబర్చిన రాధాకృష్ణన్.. తన 79వ ఏట 1975, ఏప్రిల్ 17న చెన్నై నగరంలో కన్నుమూశారు. ఉపాధ్యాయ వృత్తిపై తన ప్రేమను చాటుకున్న రాధాకృష్ణన్ గుర్తుగా సెప్టెంబరు 5వ తేదీన దేశమంతటా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తూ వస్తున్నాయి ప్రభుత్వాలు. ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ ఆ రోజున వారిని సత్కరిస్తున్నారు. ఇందులో భాగంగానే ఈ యేడు ఖమ్మం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా నుంచి రాష్ట్రానికి ముగ్గురు పేర్లను పరిశీలించి.. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసి పంపించారు జిల్లా విద్యాశాఖ అధికారులు. అలాగే జిల్లాలో మరికొన్ని దరఖాస్తులు రాగా.. వాటిని పరిశీలించి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నారు. అలాగే ఈ ఏడాది భద్రాద్రి కొత్తగూడెం నుంచి 9మంది ఉపాధ్యాయులు, ఒకరు ప్రధానోపాధ్యాయుడు దరఖాస్తు చేసుకోగా.. వీరిలో ముగ్గురి పేర్లను రాష్ట్ర విద్యాశాఖకు ప్రతిపాదనలు పంపారు. జాతీయ స్థాయి అవార్డు కోసం సింగిల్ డిజిట్‌లో దరఖాస్తులు రావడం గమనార్హం.

నేడు గురువులకు సన్మానం..

శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాలో పలువురు గురువులను ఘనంగా సన్మానించేందుకు విద్యాశాఖ అధికారులు సిద్ధమయ్యారు. గత ఏడాది అధిక వర్షాలు వచ్చి ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని పలు మండలాలలో వరదల కారణంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం నిలిపి వేసింది. అందువల్లే ఈ యేడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఓ వేడుకలా నిర్వహించేందుకు ఖమ్మం జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

సఖీ ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలిగా డాక్టర్ రమాదేవి

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సఖీ ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ ఫౌండేషన్ అధ్యక్షురాలిగా లక్ష్మీదేవిపల్లి మండలానికి చెందిన సామాజికవేత్త డాక్టర్ వంగర రమాదేవిని నియమిస్తూ గురువారం కార్యాలయ ఇన్‌చార్జ్ చంద్రకళ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు రమాదేవి మాట్లాడుతూ.. మహిళా సాధికారత కోసం, ఆర్థిక పురోగతి సాధించేందుకు సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడతామన్నారు. మహిళలకు ఏ సమస్య ఉన్నా.. 6281240539కు సమాచారం అందించాలన్నారు. తనకు బాధ్యతలు ఇచ్చినందుకు జాతీయ కౌన్సిల్ సభ్యులు మహ్మద్ షాబనా, మహ్మద్ సల్మా, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జోగు కళ్యాణి, సాధియ సిద్దిఖా, జిల్లా కో-ఆర్డినేటర్ బొర్ర జయమ్మకు ధన్యవాదాలు తెలిపారు.

ఫ్యాక్టరీలో పేరుకుపోయిన పామాయిల్ గెలలు



అశ్వారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో బూజు పడుతున్న గెలలు



ఫ్యాక్టరీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

క్రషింగ్‌కు మించి వస్తున్న గెలలు.. బూజు పడుతున్న వైనం

దిగుమతుల్లో ఆలస్యం పట్ల రైతుల ఆగ్రహం

ఆందోళన చెందొద్దన్న మేనేజర్

రెండురోజుల పాటు అప్పారావుపేట ఫ్యాక్టరీకి గెలల తరలింపు

అశ్వారావుపేట, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : గత 20 రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో.. పామాయిల్ గెలల దిగుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతీరోజు 600 నుంచి 700టన్నుల పైనే పామాయిల్ గెలలు ఫ్యాక్టరీకి చేరుకుంటున్నాయి. ఫ్యాక్టరీలో రోజుకి 450 నుంచి 500 టన్నుల గెలలను మాత్రమే క్రషింగ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుతం క్రషింగ్‌కు మించి గెలలు వస్తున్నాయి. దీనికి తోడు కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా కొద్దిసేపు క్రషింగ్‌కు ఆలస్యం కలగడంతో.. గురువారం నాటికి ఫ్యాక్టరీలో 1300 టన్నులకు పైగా గెలలు నిల్వ ఉండి పోయాయి. ఫ్యాక్టరీలో ప్లాట్‌పామ్‌లపై గుట్టలు గుట్టలుగా గెలలు పేరుకొని పోయాయి. ఆవిరి వచ్చి బూజు పడుతున్నాయి. గురువారం ఉదయం కూడా దాదాపు 120కిపైగా వాహనాలలో పామాయిల్ గెలలు వచ్చాయి. ఇదే సమయంలో ఫ్యాక్టరీలో కొద్దిసేపు క్రషింగ్‌కు ఆటంకం కలగడంతో గెలల దిగుమతి ఆలస్యమైంది. ఇప్పటికే ప్లాట్‌పామ్ పై గుట్టలుగా ఉన్న గెలలు ఓ వైపు బూజు పడుతుండగా.. మరోవైపు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్న గెలలను దిగుమతి చేసుకోవడం ఫ్యాక్టరీ సిబ్బందికి ఇబ్బందిగా మారింది. దిగుమతులు ఆలస్యం కావడం.. ఫ్యాక్టరీలో నిల్వలు పేరుకొని పోయి బూజు పడుతుండడంతో.. పామాయిల్ రైతులు పెద్ద ఎత్తున ఫ్యాక్టరీకి వచ్చి ఫ్యాక్టరీ మేనేజర్ ఎదుట నిరసన తెలిపారు. పెద్ద ఎత్తున గుమిగూడి ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం రైతులు ఫ్యాక్టరీ మేనేజర్ నాగబాబుతో మాట్లాడారు. సమస్యను సత్వరమే పరిష్కరించాలని, రైతులకు నష్టం లేకుండా చూడాలని, గెలల నాణ్యతపై ప్రభావం లేకుండా చూడాలంటూ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ.. అశ్వారావుపేటలో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో పామాయిల్ తోటలు విపరీతంగా పెరిగి పోయాయని, సీజన్‌లో సామర్థ్యానికి మించి గెలలు వస్తున్నాయని, దీనిని అధిగమించాలంటే కొత్త ఫ్యాక్టరీని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత మేనేజర్ నాగబాబు ఆయిల్‌ఫెడ్ ఉన్నతాధికారులతో సంప్రదించారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు రైతులు పామాయిల్ గెలలను దమ్మపేట మండలంలోని అప్పారావుపేట ఫ్యాక్టరీకి తీసుకెళ్లాలని సూచించారు. అశ్వారావుపేట ఫ్యాక్టరీలో గెలలు క్రషింగ్ పూర్తయ్యేందుకు చర్యలు తీసుకున్నామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. గెలల దిగుమతి కూడా సత్వరమే జరిగేలా చర్యలు తీసుకుంటామని, టోకెన్లు జారీ చేసి వాటి ప్రకారం దిగుమతులు తీసుకుంటామని రైతులకు నచ్చజెప్పారు.

కనీస వేతనం కోసం పోరాడుదాం

ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ

ఘనంగా ప్రారంభమైన జిల్లా నాలుగో మహాసభ

ఇల్లెందు టౌన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి) : ఆశావర్కర్లకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇందుకోసం అందరూ ఐక్యంగా పోరాడుదామని ఆశావర్కర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఇల్లెందు పట్టణంలో ఆశా వర్కర్ల నాలుగో జిల్లా మహాసభ జరిగింది. ఈసందర్భంగా జయలక్ష్మీ మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు కనీస వేతనం నెలకు రూ. 26వేలు ఇవ్వాలని, అలాగే ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లపై తీవ్ర వివక్షను ప్రదర్శిస్తోందన్నారు. ఈ మహాసభలో సీఐటీయూ సీనియర్ నాయకులు ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.బ్రహ్మచారి, జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడారు. గత మూడు సంవత్సరాల కాలంలో వర్కర్లు నిర్వహించిన పోరాటాలతో పాటు సాధించిన విజయాలను జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మీ మహాసభ ముందుంచారు. జిల్లా మహాసభకు జిల్లా అధ్యక్షురాలు ఝాన్సీ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి నబి, ఈసం వెంకటమ్మ, తాళూర్లి కృష్ణ, సుల్తానా వజ్జా సుశీల, హైమా భాగ్య, విజయ, సుజాత, సుగుణ, శారద, వరలక్ష్మీ, సునీత, మల్లేశ్వరి, ఉమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఆలేటి కిరణ్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ప్రజా సురేష్‌తో పాటు ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ

మోడల్ మార్కెట్‌లో మోసాలకు తావివ్వొద్దు

● కొత్త టెక్నాలజీతో రైతులకు సేవలందించండి ● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం మార్కెట్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): అధునాతన హంగులతో మోడల్‌గా రూపు దిద్దుకుంటున్న ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంట అమ్మకానికి తీసుకొచ్చే రైతులకు ఎలాంటి మోసం జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మార్కెట్‌ను సందర్శించిన ఆయన.. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సుమారు రూ. 153 కోట్ల వ్యయంతో పునఃనిర్మిస్తున్న మార్కెట్‌లో జరిగే లావాదేవీలన్నింటినీ డిజిటలైజేషన్‌తో నిర్వహించాలన్నారు. ఇక్కడి ధరలను, ఇతర మార్కెట్ల ధరలను పెద్ద పెద్ద ఎల్ఈడీ బోర్డుల ద్వారా రైతులకు తెలిసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. మార్కెట్ గేటు వద్దే పంట తెచ్చిన రైతులకు క్యూఆర్‌కోడ్‌తో ఎంట్రీ నమోదు చేయాలని ఆదేశించారు. మార్కెట్ లో ధరల దగ్గర్నుంచి, రైతులకు కల్పించాల్సిన తాగునీరు, మౌలిక వసతులు, ఎగుమతి, దిగుమతి, ట్రాఫిక్, డ్రైనేజీ వ్యవస్థ తదితర అంశాలలో నూతన సాంకేతికతను ఉపయోగించి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. అంతే కాకుండా పంట నాణ్యతను పరిశీలించే గ్రేడింగ్ యంత్రాలు, తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలు, నిత్యం ఆయా విభాగాల సిబ్బంది సహా నిరంతరం అందుబాటులో ఉండేటట్లు ప్రణాళికలు రచించాలని మార్కెట్ అధికారులను ఆదేశించారు. మిర్చి పంటకు కూడా ఈ-నామ్ అమలు చేస్తే రైతులు లోకల్ వ్యాపారుల నుంచి దోపిడీకి గురికాకుండా ఉంటారని పేర్కొన్నారు. ఈ-నామ్ కొనుగోళ్లలో ఇతర ప్రాంతాల వ్యాపారులు కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని, అప్పుడు పోటీతత్వం పెరిగి రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుందన్నారు. మార్కెట్‌లో రైతులకు, కార్మికుల ఆరోగ్య సమస్యలకు హెల్త్ సెంటర్‌తో పాటు ఇస్కాన్ సహకారంతో రుచికరమైన భోజన వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న మార్కెట్ పనులు ఎప్పటికల్లా పూర్తి చేస్తారో తెలియచేయాలని సదరు కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులను, మార్కెట్ ఇంజనీరింగ్ అధికారులను అడిగారు. మోడల్ మార్కెట్‌ను నిర్ణీత సమయంలో పూర్తిచేసి త్వరితగతిన రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, డీఎంవో ఎంఏ అలీం, అర్బన్ తహసీల్దార్ సైదులు, సెక్రెటరీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్రెటరీ వీరాంజనేయులు, మార్కెటింగ్ శాఖ డీఈ మల్లేష్, మార్కెట్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మార్కెట్ నిర్మాణ పనులకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్

వినాయక నిమజ్జన ఊరేగింపులో అపశ్రుతి

» ట్రాక్టర్ పైనుంచి జారిపడి యువకుడి మృతి

» వేంసూరు మండలంలో విషాదం



షఫీ(ఫైల్)

వేంసూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జన ఊరేగింపులో అపశ్రుతి చోటుచేసుకుంది. ట్రాక్టర్‌పై నుంచి జారి పడి ఓ యువకుడు మృతి చెందిన విషాద సంఘటన ఖమ్మం జిల్లా వేంసూరు మండలం వెంకటాపురం గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. వెంకటాపురం గ్రామంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని బుధవారం రాత్రి ట్రాక్టర్‌పై ఉంచి ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆ ట్రాక్టర్ ఇంజిన్‌పై కూర్చున్న షేక్.షఫీ(21) అనే యువకుడు ప్రమాదవశాత్తు జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే షఫీని తొలుత సత్తుపల్లి ఆసుపత్రికి.. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వేంసూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ మట్టి తవ్వకం అడ్డగింత



మట్టి తవ్వకాన్ని అడ్డుకుంటున్న గ్రామస్థులు

ఎర్రుపాలెం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కండ్రిక గ్రామం లో అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి తోలకాన్ని ఆ గ్రామస్థులు గురువారం అడ్డుకున్నారు. గ్రామానికి ఆధారభూతమైన గ్రామకంఠంగా ఉన్న భూమిని కొందరు వ్యక్తులు ప్రైవేటు కాంట్రాక్టర్లు ధారదత్తం చేయడానికి చూస్తున్నారని కొంత భూమిని ఆక్రమించుకుని దొడ్డిదారిలో పట్టాలు పొంది గ్రామకంఠం భూమిని కాజేయాలని చూస్తున్నారని తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దగోపవరం రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబరు 292/2ఎలో21ఎకరాల భూమి దివకారుణి లక్ష్మీనారాయణ శాస్త్రి పేరున దశాబ్దాలకాలంగా పీడబ్ల్యూడీ పట్వారి క్వారీగా రెవెన్యూ రికార్డులో నమోదై గ్రామకంఠంగా ఉందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా క్వారీపైకి ర్యాంపు ఏర్పాటుచేసి ఎక్సకవేటర్ సాయంతో గ్రావెల్ లోడు చేస్తుండగా గ్రామస్థులు మూకుమ్మడిగా పోయి అడ్డుకున్నారు. ఈకార్యక్రమంలో సామునూరి సీతారామరాజు, జి.రామరాజు, ఆర్.నీలవర్ధనరాజు, భూక్యా కొండయ్య, రామునాయక్, కృష్ణానాయక్, బిక్షాలు, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, సాయినాయక్ పాల్గొన్నారు.

గొర్రెపోతుల చోరీకి పాల్పడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్టు

కారేపల్లి, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో గొర్రెపోతును అపహరించకపోతున్న నలుగురు వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు సీఐ బి.తిరుపతిరెడి తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. ఎస్ఐ గోపి తన సిబ్బందితో కలిసి గురువారం ఉదయం సమయంలో ఇల్లెందుకు సమీపంలో వాహనాలను తనిఖీచేస్తున్న క్రమంలో ఆటో, రెండు మోటర్‌సైకిళ్ల పై అనుమానం వచ్చివాటిని తనిఖీ చేయగా ఆటోలో గొర్రెపోతు ఉండటంతో వారిని విచారించారు. గత కొద్ది రోజులుగా పలు గ్రామాల్లో మేకపోతులు, గొర్రెలు, గొర్రెపోతులు, కోళ్లను దొంగతనం చేసి వాటిని గుర్తు తెలియని వ్యక్తులకు వాటిని అమ్ముతున్నట్లుగా వారు ఒప్పుకున్నారని తెలిపారు. వీరివద్ద నుంచి ఆటో, రెండు మోటర్‌సైకిళ్ళ, మూడు సెల్‌పోన్లు, గొర్రెపోతును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుమెట్ల శివయ్య, ఎల్లబోయిన సురేష్, ఎల్లవుల గోపి, జగిడి ప్రకాష్‌లను అదుపులోకి తీసుకుని వారిపై కేసు నమోదుచేసి రిమాండ్‌చేసిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కె.శ్రీనివాస్, బి.సీతారాములు, పి.ఓంకార్, వెంకన్న తెలిపారు.

భద్రాద్రిలో గణేష్ నిమజ్జన సందడి

» గోదావరికి విగ్రహాల రాక

» ఈసారి రెండు వేలకు పైగా విగ్రహాలు వస్తాయని అంచనా

» 200 మందికి పైగా పోలీసులతో బందోబస్తు

» ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

భద్రాచలం, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తొమ్మిది రోజుల పాటు భక్తులచే పూజలందుకున్న గణనాధున్ని నిమజ్జనం చేసేందుకు సమయం ఆసన్నదమైంది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి గణేష్ విగ్రహాలను భద్రాచలంలోని పవిత్ర గోదావరిలో నిమజ్జనం చేసేందుకు సంబంధిత భక్త బృందాలు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నాయి... గోదావరి న ది వద్ద నిమజ్జన ఘాట్‌లో వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఐదు క్రేన్లు, రెండు ఎక్స్‌కవేటర్లు, డోజర్, రెండు లాంచీలు, ఎనిమిది బోట్లు సిద్ధంగా ఉన్నాయి. అలాగే ఆపద సమయంలో ఆదుకునేందుకు రాష్ట్ర డిజాస్టర్ రెస్క్యూ బృందం(ఎస్‌డీఆర్ఎఫ్)తో పాటు స్థానిక గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. అలాగే ఇప్పటికే నిమజ్జనఘాట్, స్నానాలఘాట్ వద్ద విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసి నిమజ్జన ప్రక్రియకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పకడ్బందీ చర్యలను జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చేసింది. రెవిన్యూ, పోలీసు, నీటిపారుదలశాఖ, వైద్యఆరోగ్యశాఖ, పంచాయతీ, భద్రాద్రి దేవస్థానం, అగ్నిమాపక శాఖ తదితర శాఖల సిబ్బంది నిమజ్జన ప్రాంతంలో ఉన్నా రు. ఇప్పటి వరకు 293 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

లాంచీలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో ప్రత్యామ్నాయం పంటే అని పలువురు పేర్కొంటున్నారు. దీనికి కారణం ఏపీలోని దవళేశ్వరం సమీపంలో గతంలో చోటు చేసుకున్న ప్రమాదాల క్రమంలో లాంచీలకు పటిష్టమైన నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో భద్రాచలంలో నిమజ్జనానికి ఈ ఏడాది రెండు లాంచీలే అందుబాటులో ఉండగా అందులో ఒక లాంచీ బాగ పాతది. దీంతో లాంచీల సమస్యను అధికమించేందుకు పంట్‌ను వచ్చే ఏడాది నుంచి వినియోగిస్తే బాగుంటుందని ఆంధ్రజ్యోతి జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లింది. ఈ సమయంలో ఆయన సానుకూలంగా స్పందించి స్థానిక నీటిపారుదల శాఖ, మత్స్యశాఖ అధికారులతో ఇందుకు సంబంధించి పరిశీలన చేసి వాటి డిజైన్లను రూపొందించి ఇతర వివరాలతో అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు.



నిమజ్జనానికి వెళ్లే మార్గమిది

బూర్గంపాడులోని సారపాక నుంచి రెండో వారధి ద్వారా భద్రాచలంలోకి ప్రవేశించాలి. బ్రిడ్జి సెంటర్, అంబేద్కర్ సెంటర్, కూనవరం రోడ్డు, డిగ్రీ కళాశాల మీదుగా గోదావరి కరకట్టకు చేరుకోవాలి. అక్కడ నుంచి గోదావరి వద్ద ఉన్న గణేష్ నిమజ్జనఘాట్‌కు చేరుకొని విగ్రహాలను అధికారులు, సిబ్బంది సూచించిన స్థలంలో అప్పగించాలి. అనంతరం వాటిని సంబంధిత సిబ్బంది గోదావరిలో నిమజ్జనానికి లాంచీలు, బోట్ల ద్వారా తరలిస్తారు. ఆదివారం సూర్య

ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు

● కలెక్టర్ జితేష్‌వి పాటిల్

వివిధ ప్రాంతాల నుంచి గణేష్ నిమజ్జనానికి తరలివచ్చే వారు ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్ స్పష్టం చేశారు. భద్రాచలంలో గురువారం సాయంత్రం గోదావరి వద్ద గణేష్ నిమజ్జనఘాట్‌ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లడుతూ ఇప్పటి వరకు ప్రశాంతంగా జరిగిన గణేష్ ఉత్సవాల్లో తుది అంకం సైతం ప్రశాంతంగా ముగిసేందుకు అందరూ అధికారులకు సహకరించాలని కోరారు. గణేష్ నిమజ్జనం కోసం వచ్చే వాహనాల్లో డీజేలు పెట్టి ఇబ్బంది పెట్టవద్దని సూచించారు. అలాగే బాణసంచా పేల్చివేతలు చేపట్టవద్దని ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను గోదావరిలో వదలవద్దని ముఖ్యంగా బ్రిడ్జిపై నుంచి వేసే ప్రయత్నం చేయవద్దని స్పష్టం చేశారు. గోదావరి తల్లిలాంటిదని దానిని కలుషితం చేయవద్దని భక్తులను ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, నీటిపారుదల శాఖ ఈఈ ఎస్కే జానీ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఆర్పీ చైతన్య, నీటిపారుదల శాఖ డీఈ మధుసదూన్, జేఈ వెంకటేష్, తహసీల్దారు వెంకటేశ్వర్లు, సీఐ నాగరాజు, ఆర్ఐ నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

ఖమ్మం రూరల్, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి సమయంలో బైపాస్ రోడ్లపై లారీలను, కార్లను ఆపి వారిని బెదిరించి డబ్బులు వసూల్ చేస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన ఖమ్మం రూరల్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏదులాపురం మునిసిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన కట్టుకూరి నవీన్, కూసుమంచి మండలం బోడియా తండాకు చెందిన జాటోతు సాగర్, రూరల్ మండలం బారుగూడెం గ్రామానికి చెందిన దంతాల వెంకటనారాయణ, రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కత్తుల మోహన్ చంద్రా అనే నలుగురు వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో బైపాస్ రోడ్డులో వెళ్లే లారీలను ఆపి మేము ఆర్టీవో అధికారులమని డ్రైవర్లను బెదిరించి డబ్బులు వసూల్ చేస్తుంటారు. రెండు రోజుల క్రితం తిరుమలాయపాలెం మండలంలోని ఓ హోటల్ యజమానిని బెదిరించి రూ.8 వేలు వసూల్ చేశారు. బుధవారం రాత్రి రూరల్ మండలం, ఆరెంపుల గ్రామ శివారులో ఓ లారీని ఆపి డ్రైవర్‌ను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో సదరు డ్రైవర్ పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. సూర్యాపేట జిల్లా, సూర్యాపేట టౌన్‌కు చెందిన లారీ డ్రైవర్ ఆరెంపుల శ్రీశైలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

భర్త బంధువు వేధింపులతో వివాహిత ఆత్మహత్య



మోషిత (ఫైల్)

ఖమ్మంక్రైం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): భర్త తరుపు బంధువు వరుసకు మామ అయ్యే వ్యక్తి కొంతకాలంగా వేధిస్తుండడంతో వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం అర్ధరాత్రి ఖమ్మంనగరంలో జరిగింది. త్రీటౌన్ పోలీసులు, మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు.. శ్రీనివాసనగర్ సమీపంలో నివాసం ఉంటున్న రెడ్డి సుజాతకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరిలో ఒకరు అనకాపల్లిలో ఉంటుండగా చిన్నకుమార్తె చౌడం మోషిత(24) నగరంలో ఓ కళాశాలలో జీఎన్ఎం మొదటి సంవత్సరం చదువుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తుం ది. 2018లో మోషిత తాను నివసించే ఇంటి సమీపంలో ఉండే బెజ్జం నవీన్‌ను ప్రేమించి పెద్దల సమక్షంలో వివాహం చేసుకుంది. అప్పటి నుంచి తన భర్తతో వేరుగా ఉంటూ ఉద్యోగం చేసుకుంటున్న మోషితను గత మూడు నెలల నుంచి భర్తకు బాబాయి వరుసైన బెజ్జం రామకృష్ణ వెంటపడుతూ వేధిస్తున్నాడు. ఈవిషయం గతంలోనే భర్త రామకృష్ణకు చెప్పడంతో పెద్దలకు చెప్పి పలుమార్లు హెచ్చరించారు. అయినా రామకృష్ణ తీరుమారకపోగా మోషిత పనిచేస్తున్న ఆసుపత్రి వద్దకు వెళ్లడం, ఫోన్లు చేసి బయటకు రావాలని ఇబ్బంది పెట్టడం వంటివి చేస్తున్నాడు. మోషిత ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి సోషల్‌మీడియాలో పెడతానంటూ బెదిరిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 4గంటల సమయంలో కూడా మోషిత పనిచేస్తున్న ఆసుపత్రి వద్దకు వెళ్లి బెదిరించాడు. దీంతో తను విధులు ముగించుకుని ఇంటికి వచ్చింది. అర్ధరాత్రి సమయంలో ఇంటిలో కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వారందరు వినాయక విగ్రహం వద్ద ఉండడంతో ఇంటిలోని సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కొద్దిసేపటి తర్వాత తల్లి ఇంటికి వచ్చి చూడగా ఉరేసుకుని ఉండడంతో స్థానికుల సహాయంతో ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిశీలించి మృతి చెందినట్టు నిర్ధారించారు. కాగా మోషిత మృతిపై అనుమానం ఉందని, తనను ఇబ్బందులు పెట్టిన రామకృష్ణపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మృతురాలి తల్లి సుజాత త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటుకు గురై గిరిజన రైతు మృతి



లక్ష్మయ్య(ఫైల్)

టేకులపల్లి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): పాముకాటుకు గురై ఓ గిరిజన రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని రామచంద్రునిపేట పంచాయతీ మురుట్ల గ్రామంలో గురువారం చోటుచేసుకొంది. వివరాల ప్రకారం మురుట్ల గ్రామానికి చెందిన వజ్జ లక్ష్మయ్య(45) గురువారం కోతుల కాపల కోసం తన మొక్కజొన్న పంటచేను వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో చూడకుండా చేలో గడ్డిలో ఉన్న పామును తొక్కాడు. ఆ పాము రైతును కాటువేసింది. వెంటనే ఇంటికి వచ్చి విషయం కుటుంబ సభ్యులకు తెలపడంతో చికిత్స కోసం సులానగర్ పీహెచ్‌సీకి, అక్క డి నుంచి కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. మృతునికి భార్య కూతురు, కుమారుడు ఉన్నారు.

రేపు మద్యం దుకాణాలు, బార్లు బంద్: సీపీ

ఖమ్మంక్రైం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): గణేష్ విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జనం ఉన్న నేపథ్యంలో ఈనెల 6న ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మద్యం విక్రయాలు నిలిపివేయాలని పోలీసుకమిషనర్ సునీల్‌దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు వైన్‌షాపులు, మద్యం సరఫరా చేసే, బార్‌అండ్‌రెస్టారెంట్లు, క్లబ్‌లు మూసివేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్టు తెలిపారు, అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

ఆరుగురిపై బైండోవర్ కేసులు

ఖమ్మం రూరల్, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): గత ఏడాది గణేష్ నిమజ్జన వేడుకల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించిన ఆరుగురు వ్యక్తులపై పోలీసులు గురువారం బైండోవర్ కేసులు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన చీకటి ఉదయ్ కుమార్, మద్దెల రమేష్, ఎలకమని మనోహర్, రెడ్డిమళ్ల హుస్సైన్ సాగర్, సువర్ణ ఉదయ్, మద్దెల సందీప్‌లు గత ఏడాది వినాయ నిమజ్జనం సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, అనుచితంగా ప్రవర్తించడం జరిగింది. దీంతో వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో వారిపై బైండవర్ కేసులు నమోదు చేశారు. అయితే ఈ ఏడాదికూడా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారికి రూ.50 వేల జరిమానా, తోపాటు వారిని రిమాండ్ చేయడం జరుగుతుందని రూరల్ ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.



ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా శివ ప్రసాద్

ఖమ్మంఖానాపురంహవేలి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఖమ్మం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా శివ ప్రసాద్‌ను నియమిస్తూ ఆర్టీసీ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం డిపో మేనేజర్‌గా విధులు నిర్వహించిన దినేష్‌కుమార్‌ను కామారెడ్డి డిపోకు బదిలీ చేశారు. కాగా శివప్రసాద్ ఖమ్మం డిపో పరిధిలో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ట్రాఫిక్ సీఐగా ఉన్న సమయంలో ఉద్యోగొన్నతిపై మహబూబాబాద్ డిపో మేనేజర్‌గా బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం బదిలీలలో భాగంగా ఖమ్మం డిపో మేనేజర్‌గా తిరిగి బదిలీపై రానున్నారు. సత్తుపల్లి డిపో మేనేజర్‌గా ఉన్న రాజ్యలక్ష్మీని కొత్తగుడెం డిపోకు, కొత్తగుడెం డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్‌ను వనపర్తి డిపోకు, భద్రాచలం డిపో మేనేజర్ బి. తిరుపతిని హైదరాబాద్ ప్రధాన కార్యాలయానికి బదిలీ చేశారు.

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

▸ మేయర్ పునుకొల్లు నీరజ



మాట్లాడుతున్న మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): నవరాత్రి ఉత్సవాలు అనంతరం నిర్వహించే గణపయ్య నిమజ్జనానికి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మేయర్ పునుకొల్లు నీరజ ఆదేశించారు. గురువారం ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతంలోని కాల్వోడ్డు, బొక్కలగడ్డ, ప్రకాశ్‌నగర్ గణేష్ నిమజ్జన ఘాట్‌లను పరిశీలించారు. మున్నేరు వరద తీవ్రత వాతావరణ అంశాలను ఇంజనీరింగ్ ఈఈ కృష్ణలాల్‌తో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ ధరణి, అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు కల్పించాలి

ఖమ్మం రూరల్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని 12 గ్రామాల్లో ఉపాధి హామీ పనులు కొనసాగించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ క్రాస్‌రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో గురువారం జరిగిన వ్యకాసం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూరల్ మండలం నుంచి 12 గ్రామాలను విడదీయడంతో అట్టి గ్రామాల్లో ఉపాధిహామీ పనులు జరగడంలేదన్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కావున అధికారులు దృష్టి సారించి 12 గ్రామాల్లో వెంటనే ఉపాధి పనులు కల్పించి ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా నాయకులు పి.సంగయ్య, నాగేశ్వరరావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో గురుపూజోత్సవం

కూసుమంచి/ నేలకొండపల్లి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): కూసుమంచి, నేలకొండపల్లి ఉన్నత పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి: ఏసీపీ

ఖమ్మం రూరల్/తిరుమలాయపాలెం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎస్ఐ కూసుపుడి జగదీష్ తెలిపారు. గురువారం వారు మాట్లాడారు. ఖమ్మం రూరల్, ఏదులాపురం మునిసిపాలిటీకి సంబంధించిన వినాయక విగ్రహాల నిమజ్జనాలను నాయుడుపేట మున్నేరు వద్ద ఏర్పాట్లను తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో శ్రీదేవి తదితరులు పరిశీలించారు.

క్వారీలో దొంగతనం

తిరుమలాయపాలెం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుబ్లేడు గ్రామంలో గల ఓ గ్రానైట్ క్వారీలో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. క్వారీలో ఉన్న ఏడు జాకీ రాడ్లను ఎత్తుకెళ్లారు. వీటి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని కంపెనీ సూపర్‌వైజర్ రఘురాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జగదీష్ తెలిపారు.

కుక్కల బెడదను నియంత్రించాలి

ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలో కుక్కల తీవ్రత అధికంగా ఉందని, పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల నుంచి వాహనదారుల వెంటపడి కాటు వేస్తున్నాయని, నగరంలో కుక్కల బెడదను నియంత్రించాలని సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ నగర కార్యదర్శి ప్రతాపనేని శోభ కోరారు. ఈ మేరకు గురువారం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యను నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, ఇమ్మడి వెంకటేశ్వర్లు, ధరణి కృష్ణ, ములకపల్లి లక్ష్మీనారాయణ, సత్తార్, దోడ్డేటి అశోక్ పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలను ఏర్పాటు చేయాలని దీక్ష

తిరుమలాయపాలెం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): తిరుమలాయపాలెంలో ప్రభుత్వ భూమిలో ఐటీఐ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ అఖిలపక్షపార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈసందర్భంగా టీడీపి జిల్లా నాయకుడు కొండబాల కరుణాకర్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో కొమ్ము శ్రీను, వెన్నబోయిన రమేష్, కొమ్ముపూలే, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్దుబాటు.. ఇంకెన్నాళ్లు?

(3వ పేజీ తరువాయి)

151 నుంచి 200 మంది విద్యార్థులు ఉంటే ఆరుగురు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఆదేశాలున్నాయి. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక తరగతులను ఒకరిద్దరు ఉపాధ్యాయులతోనే నెట్టుకొస్తున్నారు. మరీ మారుమూల గ్రామాల్లోనైతే ఒకే ఉపాధ్యాయుడు దిక్కవుతున్నారు. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన చదువు అందడం లేదు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతీ తరగతికి లేదా సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వాలని ఎస్టీటీలు చాలాకాలంగా విద్యా శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నా ఫలితం లేదు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడితో పాటు ఒక ప్రధానోపాధ్యాయుడిని కేటాయించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపై జిల్లా విద్యా శాఖ వివరాలు సేకరిస్తోంది. యూడైస్‌లో నమోదు చేసిన వివరాల ప్రకారం సర్దుబాటు చేయాల్సిన ఉపాధ్యాయుల వివరాలను మండలాల వారీగా సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఇది వరకే ఎంఈవోలను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిన ఉపాధ్యాయుల వివరాలపై కసరత్తు ప్రారంభమైంది. పూర్తి సమాచారం రాగానే కలెక్టర్‌కు నివేదిక అందజేస్తే తదుపరి చర్యలపై కలెక్టర్ నిర్ణయం తీసుకోనున్నారు.

జిల్లాలో కొన్ని పాఠశాలల్లో ఇలా,

బోనకల్ మండలం ముష్టికుంట్ల జెడ్పీహెచ్‌లో 112 మంది విద్యార్థులకు 10 మంది ఉపాధ్యాయులు, ఆళ్లపాడు పాఠశాలలో 69మంది విద్యార్థులకు 10మంది ఉపాధ్యాయులు, బోనకల్‌లో 107మంది విద్యార్థులకు 14మంది ఉపాధ్యాయులు, బ్రాహ్మణపల్లిలో 45మంది విద్యార్థుకు 8మంది ఉపాధ్యాయులు, చిరునోములలో49మంది విద్యార్థులకు 9మంది, చింతకాని మండలం నేరడ బడిలో 75మందికి 11 మంది టీచర్లు, ప్రొద్దుటూర్‌లో 51మంది విద్యార్థులకు 9 మంది, బస్వాపురంలో 51 మంది చిన్నారులకు 12మంది, ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ పాఠశాలలో 381 మంది విద్యార్థులకు 17మంది, రిక్కాబజార్ పాఠశాలలో 299మంది విద్యార్థులకు ఆరుగురు, పుట్టకోట పాఠశాలలో 60మంది విద్యార్థులకు 8మంది, కొణిజర్ల మండలం పల్లిపాడులో 63మంది విద్యార్థులకు 9మంది ఉపాధ్యాయులున్నారు.

గణేష్ నిమజ్జనం సందర్భంగా

ట్రాఫిక్ ఆంక్షలు

- కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు
- నిమజ్జన సమయంలో పలు రూట్లలో దారిమళ్లింపు
- సీపీ సునీల్‌దత్



ఖమ్మంక్రైం, సెప్టెంబరు4(ఆంధ్రజ్యోతి): గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైనా భద్రత ఏర్పాట్లతో పాటు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్టు పోలీసుకమిషనర్ సునీల్‌దత్ తెలిపారు.

నిమజ్జనం అనంతరం

వాహనాల తిరుగుప్రయాణం ఇలా...

రూట్‌నెంబరు1- మున్నేరు పంపింగ్‌వెల్‌రోడ్డు, త్రీటౌన్ పోలీసుస్టేషన్, హర్కారాబావిసెంటర్, మూడు బొమ్మలసెంటర్, బోసుబొమ్మ సెంటర్, చర్చికాంపౌండ్ మీదుగా వెళ్లాలి

రూట్‌నెంబరు2- మున్నేరు, పంపింగ్‌వెల్‌రోడ్డు త్రీటౌన్ పోలీసుస్టేషన్, హర్కారాబావిసెంటర్, మూడు బొమ్మలసెంటర్, బోసుబొమ్మ సెంటర్, చర్చికాంపౌండ్, జడ్పీసెంటర్, ఇల్లెందుక్రాస్‌రోడ్డు, ఎన్టీఆర్‌సర్కిల్‌లేదా మమతా సర్కిల్ మీదుగా వెళ్లాలి

రూట్‌నెంబరు3- ప్రకాష్‌నగర్ మున్నేరు, సెయింట్ జోసఫ్‌సెంటర్ , చర్చికాంపౌండ్ మీదుగావెళ్లాలి.

బ్రిడ్జిలపై సాధారణ వాహనాల నిలిపివేత

అదేవిధంగా ప్రకాష్‌నగర్ బ్రిడ్జి, కాల్వొడ్డు బ్రిడ్జిల ద్వారా ఇరువైపులా అన్నిరకాల వాహనాల రాకపోకలు నిమజ్జన పూర్తయ్యేవరకు రోడ్డు మూసివేయబడుతుందని సీపీ తెలిపారు. అదేవిధంగా రాపర్తినగర్, కరుణగిరి బ్రిడ్జి ద్వారా సాధారణ వాహనాలకు మాత్రమే అనుమతించబడును. మయూరిసెంటర్ బ్రిడ్జినుండి నిమజ్జన సమయంలో వాహనాల రాకపోకలు నిషేధం. ఊరేగింపు మయూరిబ్రిడ్జిమీదుగా అనుమతిలేదు.

ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో శనివారం వాహనదారులు గణేష్‌నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాల ఎంచుకోవాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీసు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్అండ్‌బీ, వైద్య, విద్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయన సంఘటనలు జరగకుండా అన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని శోభాయాత్రలో సౌండ్‌సిస్టమ్, డీజేలు, లేజర్ లైట్లు వినియోగించడం నిషేధమన్నారు. వాహనాల డ్రైవర్లు మద్యం మత్తు పానీయాలు సేవించవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపతే తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనాయ సంఘటనలు జరగకుండా అడిసనల్ డీసీపీ ప్రసాదరావుతో పాటు సుమారు 500మంది పోలీసుసిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. గతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా గణేష్ నిమజ్జనాలు జరిగాయని, అదేవిధంగా ఇప్పుడు కూడా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఖమ్మం డివిజన్‌లో సుమారు 700గణేష్ విగ్రహాలున్నాయని, వీటిని రెండు ప్రాంతాల్లో నిమజ్జనం చేస్తారని అంచనా ఉందని తెలిపారు.

నగరంలో గణేష్ శోభాయాత్ర

కొనసాగించాల్సిన మార్గాలు

- మామిళ్లగూడెం విగ్రహాల ఊరేగింపు మయూరి సెంటర్, కిన్నెరసెంటర్,జడ్పీసెంటర్, చర్చికాంపౌండ్,, ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్‌లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జన పాయింట్‌కు చేరుకోవాలి.

-ఆర్‌టీఏ కార్యాలయం, బ్యాంకుకాలనీ గణేష్ విగ్రహాల ఊరేగింపు ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లెందుక్రాస్‌రోడ్, చర్చికాంపౌండ్ మీదుగా మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్‌లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జన పాయింట్‌కు చేరుకోవాలి

- రోటరీనగర్, ఇందిరానగర్ గణేష్ విగ్రహాల ఊరేగింపు మమతా క్రాస్‌రోడ్డు, ఇల్లెందు క్రాస్‌రోడ్డు, జడ్పీ సెంటర్ మీదుగా ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్‌లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జన పాయింట్‌కు చేరుకోవాలి.

-కస్బాబజార్, కమాన్‌బజార్ విగ్రహాల ఊరేగింపు చర్చికాంపౌండ్,ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్‌లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జన పాయింట్‌కు చేరుకోవాలి

- గొల్లగూడెం, శ్రీనగర్ కాలనీ, గణేష్ విగ్రహాల ఊరేగింపు లకారం ట్యాంక్‌బండ్‌నుంచి చెరువుబజార్ మీదుగా చర్చికాంపౌండ్,ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్‌లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జన పాయింట్‌కు చేరుకోవాలి

- శ్రీరామ్‌హిల్స్‌ముస్తఫానగర్ గణేష్ విగ్రహాల ఊరేగింపు ముఎస్తఫానగర్, చర్చికాంపౌండ్,ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్‌లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జన పాయింట్‌కు చేరుకోవాలి

- వైరారోడ్డు గణేష్ విగ్రహాల ఊరేగింపు ,జడ్పీసెంటర్, చెరువుబజార్, చర్చికాంపౌండ్,ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్‌లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జన పాయింట్‌కు చేరకోవాలి

- సారథీనగర్, గాంధీచౌక్ గణేస్ విగ్రహాల ఊరేగింపు పీఎస్ఆర్‌రోడ్డు, గుంటిమల్లన్న రోడ్డు, ట్రంక్ రోడ్డు, నయాబజార్ ప్రకాష్‌నగర్ మున్నేరు వద్ద నిమజ్జనం పాయింట్ చేరుకోవాలి.

ఘనంగా విఘ్నేశ్వరుడికి పూజలు

జిల్లాలో గణేష్ నవరాత్రులలో భాగంగా గణేష్ మండపాల వద్ద అన్నదానాలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని జల్లేపల్లిలో గణేష్ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను పుసులూరి బాబురావు-జయమ్మ కుమారుడు వేణు-అనూష రూ.90,116లకు దక్కించుకున్నారు. 19వ డివిజన్ స్తంభాద్రి నగర్‌లోని శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఖమ్మం రామచంద్రయ్యనగర్‌లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



19వ డివిజన్‌లో అన్నదానం నిర్వహిస్తున్న తుమ్మల యుగంధర్



1వ డివిజన్ రైల్వే కాలనీలో మహిళల కోలాటం



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో...



ఎన్ఎస్‌పీ క్యాంపులో అన్నదానం చేస్తున్న మెప్మా ఏవో శ్రీకాంత్



తిరుమలాయపాలెంలో లడ్డూను దక్కించుకున్న వేణుఅనూష

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఇల్లు ఒకరికి .. బిల్లు మరొకరి

కథనంపై స్పందన

కామేపల్లి, సెప్టెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఇల్లు ఒకరికి... బిల్లు మరోకరికి అనే శీర్షికతో ఆగస్టు 31న ఆంధ్రజ్యోతి ప్రచురణ అయిన విషయం విధీయతమే.. అందుకుగాను అధికారులు స్పందించారు. గురువారం రేపల్లెవాడలో గ్రామంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు నిర్మాణం చేపట్టిన ఇంటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తేజావత్ రవి అనే వ్యక్తులు ఇద్దరు ఉన్నారని వారు ఇద్దరు ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవడంతో ఒకరికి మంజూరు అయింది, కానీ మంజూరు కానీ వ్యక్తికి ఇళ్లు వచ్చిందని అధికారులు తెలపడంతో అతను ఇంటి నిర్మాణం చేపట్టాడు. బేస్‌మట్టం లెవెల్ నిర్మాణం కావడంతో అమంజూరు కానీ వ్యక్తి ఫొటో దిగాడు. చివరికి అసలు మంజూరు అయిన వ్యక్తి ఖాతా మొదటి పేమెంట్ జరిగిందని తెలిపారు. ఖాతాలో పడిన వ్యక్తికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిందని అధికారులు నిర్ధారించుకొని అతడినే ఇంటిని నిర్మించుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన మరో రవిని మరో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇదే ఘటనపై బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జాలే శ్రీను ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌తో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావుతో ఫోన్‌లో మాట్లాడించడం జరిగిందని, సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని సూచించినట్లు తెలిపారు..

నగరాభివృద్ధికి.. మాస్టర్‌ప్లాన్

(3వ పేజీ తరువాయి)

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అనేక సౌకర్యాలు కల్పిస్తూ రూపొందించాం. రెండునెలల్లో ఆమోదించి అమలుకు శ్రీకారం చుడతాం. పాత మాస్టర్‌ప్లాన్‌కు భిన్నంగా ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేశాం. నగర జనాభా ఇప్పుడు సుమారు 6లక్షల ఉండగా.. 10లక్షల జనాభా పెరుగుదల అంచనా మేరకు కొత్తగా ఇళ్లు, కాలనీలు అనేకం రాబోతున్నాయి.

ఆంధ్రజ్యోతి: నగరం అభివృద్ధికి చేపడుతున్న ప్రత్యేక చర్యలు?

మేయర్ : వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో గడిచిన ఏడాదిన్నరగా పెద్దఎత్తున ఖమ్మం నగరంలో సుమారు రూ.2వేలకోట్లతో చేపట్టిన అబివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ తర్వాత ఖమ్మంనగరమే మోడల్‌గా ఉంది. అందుకే ప్రతి సారి ఉత్తమ కార్పొరేషన్‌గా అవార్డు అందుకుంటున్నాం. ఉమ్మడిజిల్లాతోపాటు పక్క జిల్లాల నుంచి కూడా అనేకమంది ఖమ్మం వచ్చి నివసిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి ఎలా ఉంది?

మేయర్ : కార్పొరేషన్ పరిధిలో పూర్తి స్థాయి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి రూ.1200కోట్లతో ప్రతిపాదనలు చేశాం. పుణ, ఇండోర్‌లో ఉన్న ఈ విధానం వల్ల పారిశుధ్య సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అలాగే నగరంలోని వ్యర్థజలాలను శుద్ధి చేసి వదిలే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఖమ్మంనగరంలో రూ.250కోట్లతో ఊరచెరువు నుంచి అల్లీపురం వరకు చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే పలు కాలనీలకు వరద సమస్య తప్పుతుంది. మున్నేరు తీరంలో కూడా వరద కట్టల నిర్మాణం ముమ్మరంగా దీనికితోడు మంత్రి తుమ్మల సహకారంతో ఖమ్మంలో మెడికల్ కాలేజీ భవనం, ప్రభుత్వ, ప్రైవేటు విద్యారంగ సంస్థ భవనాల పనులు వేగంగా జరుగుతున్నాయి. ముస్తఫానగర్ నుంచి మమతా రోడ్డు వైపు, రైల్వేస్టేషన్ నుంచి పాత మునిసిపల్ ఆఫీస్ వరకు విస్తరణ పనులు చేపడుతున్నాం. ఇంకా కొత్తగా పలు చోట్ల విస్తరణ పనులు చేపట్టబోతున్నాం.

ఆంధ్రజ్యోతి: కార్పొరేషన్‌కు ఉన్న ఆదాయ వనరులు పరిస్థితి?

మేయర్ : పన్నుల ద్వారా ఏటా రూ.30కోట్ల ఆదాయం వస్తుంది. 75వేలపైగా తాగునీటి పంపులు ఉండగా వాటి ద్వారా నీటితీరువా సొమ్ము సమకూరుతుంది. ఇక ఎల్ఆర్ఎస్ కింద రూ.80కోట్లు రాగా.. ఈ ఆదాయం పెంచుకునేందుకు ఇంటి పన్నులు, షాపింగ్‌కాంప్లెక్స్ పనులపై కొత్త ప్రతిపాదనలు చేస్తున్నాం. పన్నుల రివిజన్‌వల్ల అదనంగా రూ.50లక్షల ఆదాయం వస్తుంది.

ఆంధ్రజ్యోతి: అంటువ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

మేయర్ : ఇళ్ల మధ్య చాలా ఖాళీప్లాట్లు ఉన్నాయి. నోటీసులిచ్చినా చాలా మంది యజమానుల నుంచి స్పందన లేదు. ఇకపై యజమానులు నిర్లక్ష్యం చేస్తే కార్పొరేషన్ ద్వారా ప్లాట్లు శుభ్రం చేయించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఆ ఖర్చుకు సంబంధించి సొమ్ములను ప్లాట్ల యజమానులనుంచి వసూలు చేస్తాం. ఇక పారిశుధ్య చర్యల్లో భాగంగా నగరంలో 60ట్రాక్టర్లతో 84 స్వచ్ఛఆటోలతో చెత్తను సేకరిస్తున్నాం. మందు పిచికారీ, ఫాగింగ్ ద్వారా దోమల నివారణ చర్యలు చేపడుతున్నాం. మానవవ్యర్థాల శుద్ధీకరణ కోసం రూ.5.48కోట్లతో దానవాయిగూడెం వద్ద కర్మాగారం ఏర్పాటుచేసి ఎరువులను తయారుచేస్తున్నాం. హరితహారం మొక్కలకు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నగర సుందరీకరణకు చేపడుతున్న చర్యలు?

మేయర్ : రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా వెలుగుమట్ల అర్బన్ అటవీపార్కు, లకారం పార్కు, ఇతర డివిజన్లలో కూడా పార్కులున్నాయి. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేశాం. వెలుగుమట్ల పార్కు ప్రధాన రహదారి నుంచి వెలుగమట్ల వరకు డబుల్‌రోడ్, లైటింగ్ ఏర్పాటుచేసి ఖమ్మం -వైరారోడ్డుకు వెలుగుమట్ల పార్కును అనుసంధానం చేయబోతున్నాం.

ఆంధ్రజ్యోతి: అమృత్ పథకం పనులు ఎంతవరకు వచ్చాయి?

మేయర్ : తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం సుమారు రూ.229కోట్లు కేటాయించింది. దీని ద్వారా సుమారు 606 కి.మీ. వరకు తాగునీటి పైపులైన్లు వేశాం. కొత్తగా 45వేల తాగునీటి కుళాయిలు, 18ట్యాంకులు నిర్మించాం.



బీటెక్ థర్డ్ ఇయార్ ఫలితాల్లో 'విజయ' విద్యార్థుల ప్రతిభ

కొణిజర్ల, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): బీటెక్ ఇంజనీరింగ్ మూడో సంవత్సర ఫలితాల్లో స్థానిక విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చక్కని ప్రతిభ చాటారు. ఈ మేరకు గురువారం విద్యార్థులను కళాశాల యాజమాన్యం, సిబ్బంది అభినందించారు. సీఎస్‌డీ విభాగానికి చెందిన సుల్తానా బేగం 92శాతం, సీఎస్ఎం విభాగంలో దివ్య91శాతం, ఈఈఈవిభాగంలో లక్ష్మిప్రియాంక 90శాతం, సీఎస్ఈలో సాయిప్రియ90శాతం, సాయిసుమాంజలి90శాతం, అశ్వని89శాతం, ఈసీఈలో భూమిక89శాతం, స్రవంతి 88శాతం మార్కులతో ఉత్తమంగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల వైస్‌ఛైర్‌పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ చిన్నయ్య, వైస్‌ప్రిన్సిపాల్ ఆయేషతరుణం, డీన్ శ్రీనివాసరావు,ఏవో ఫరీద్‌బాబా తదితరులు అభినందించారు.

గేదెల కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలి

▸ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మధిర, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పాడి గేదల కొనుగోలును పారదర్శకంగా చేపట్టాలని, లబ్ధిదారలు అనుమతితోనే పశువుల కొనుగోలు జరగాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం మధిర మునిసిపల్ కార్యాలయంలో అధికారులు, ఇందిరా డైరీ పశువుల కొనుగోలు టీం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌తో కలిసి ఆయన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఇందిరా డైరీని కట్టుదిట్టంగా ఎటువంటి అక్రమాలకు ఆస్కారం లేకుండా చూడలన్నారు. ఇందిరా డైరీ కార్యక్రమంలో మొత్తం 20వేల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు గేదెల చొప్పున 40 వేల గేదలను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మొదటి విడత కింద ఈ నెల 6న పశువుల కొనుగోలుకు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. పాడి పశువల కొనుగోలులో లబ్ధిదారుల భాగస్వామ్యం ఉండాలని వారి అనుమతితోనే కొనుగోలు జరగాలని కొనుగోలుకు సంబంధించిన డాక్యుమెంట్ పక్కాగా ఉండాలని ప్రతి పశువుకు బీమా చేయాలని అన్నారు. గేదెల రీసైక్లింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలని పశువులకు చెందిన ఆహారం ముందే సిద్ధంగా ఉంచుకోవాలని పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని అన్నారు. డీఆర్డీఓ పీడి సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్‌బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మీ, తహసీల్దార్ రాంబాబు, కమిషనర్ సంపత్ కుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను తరలిస్తే ఆందోళన తప్పదు

కల్లూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కల్లూరు గిరిజన ఆశ్రమ పాఠశాలను వేరే ప్రాంతానికి తరలిస్తే ఆందోళన తప్పదని సీపీఐ నాయకుడు దామాల దయాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ అన్నారు. గురువారం కల్లూరులో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసి వారు ఈ మేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇక్కడ పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్య సంత్సరం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు ఫుడ్‌పాయిజన్ అయిందన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలా జరిగిందని వారు ఆరోపించారు. కల్లూరు ప్రాంతం నుంచి గిరిజన పాఠశాలను తరలిస్తే పరిసర మండలాల గిరిజన విద్యార్థినులు ప్రభుత్వ విద్యకు దూరమవుతారన్నారు. ఈ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం తరుపున అధికారులు సత్వరమే పరిష్కారించాలని వారు కోరారు. తరలింపును విరమించుకోకపోతే ఏఐఎస్ఎఫ్ తరుపున ఆందోళన చేస్తామన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగులుమీరా, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు, సందేశ్ తనీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే శిక్షార్హులు



ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయిస్తున్న తహసీల్దార్

వైరా, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వైరాలోని సోమవరం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 98లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించిన ప్రభుత్వ స్థలాల్లో గురువారం తహసీల్దార్ కేవీ.శ్రీనివాసరావు పర్యవేక్షణలో సిబ్బంది హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. 110ఏళ్ల నాటి నిజాం నవాబు హయాంలో నిర్మించిన నీటిపారుదలశాఖ విశ్రాంతి భవనం పక్కనే ఉన్న గుట్టలను పగులగొట్టి ఓ ప్రైవేట్ వ్యక్తి కబ్జాకు పాల్పడ్డాడు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి నీటిపారుదల శాఖ విశ్రాంతి భవనానికి పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఒక వ్యక్తి కబ్జా చేశాడు. 'గుట్టలు గుల్లా...ఐబీ గెస్ట్ హౌస్‌కు వల' అనే శీర్షికన గత నెల 25వతేదీన 'ఆంధ్రజ్యోతి'లో ఒక కథనం ప్రచురితమైంది. వెంటనే తహసీల్దార్ శ్రీనివాసరావు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తిని హెచ్చరించారు. తనకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉందని సదరు ప్రైవేట్ వ్యక్తి చెప్పడంతో తహసీల్దార్ వాటిని పరిశీలించి టిప్పన్ సర్వే చేయించారు. చివరికి అది ప్రభుత్వ స్థలంగా నిర్ధారించి ఇది ప్రభుత్వ స్థలం, ఆక్రమించిన వారు శిక్షార్హులంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేశారు. అలాగే సర్వేనెంబర్ 98లోనే మరికొంతమంది కబ్జా చేసిన స్థలంలో కూడా ఇదే తరహా బోర్డులు తహసీల్దార్ శ్రీనివాసరావు సమక్షంలో రెవెన్యూ సిబ్బంది ఏర్పాటుచేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

'మన పని మనం' చేసుకోవడంలో తప్పేమీ లేదు

సత్తుపల్లిరూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మనపని మనం చేసుకోవడంలో తప్పేమీ లేదని సత్తుపల్లి మండల విద్యాశాఖాధికారి నక్కా రాజేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులు తనిఖీతో పాటు హాస్టల్లో విద్యార్థినీలు నిద్రించే గదులు, మరుగుదొడ్లు, సరుకుల స్టాక్, వంటగది, వడ్డించే ఆహారం రుచిచూసి పలు సూచనలు చేశారు. పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తూ అన్ని వసతులు కల్పించాలని, హాస్టల్ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని వార్డెన్ బెల్లంకొండ హేమలతకు సూచించారు.

అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్

- శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌కు నిత్యం మరమ్మతులే
- పందులు, కుక్కల స్వైరవిహారం
- అధ్వానంగా మరుగుదొడ్ల నిర్వహణ



బస్టాండ్ ఆవరణలో తిరుగుతున్న పందులు

సత్తుపల్లిరూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆదాయంలో సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ భేష్ అనిపించుకుంటూ ఏ ఏటికాయేడు రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకుంటుంది. ఉద్యోగులు కూడా రాష్ట్ర, రీజియన్ స్థాయిల్లో ఉత్తమ ప్రదర్శనలతో ముందుంటున్నా సత్తుపల్లి బస్టాండ్ నిర్వహణ మాత్రం అస్తవ్యస్తంగా మారింది. మొత్తం 5ప్లాట్‌ఫారాలతో 5దశాబ్దాలుగా ఇక్కడి ప్రయాణీకులకు విశేష సేవలందిస్తున్న సత్తుపల్లి బస్టాండ్ నేడు నిర్వహణ లోపంతో కనిపిస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. శిథిలావస్థకు చేరిన బస్టాండ్‌లో నిత్యం మరమ్మతులతోనే సరిపెడుతుండగా ఇటీవలే ఓ ప్లాట్‌ఫారాన్ని రేకులతో నిర్మించారు.

కంపుకొడుతున్న మరుగుదొడ్లు

బస్టాండ్ ఆవరణలోని మోడ్రన్ టాయిలెట్లతోపాటు అధికారులు, సిబ్బంది కోసం డీఎం కార్యాలయం భవనం కింద మరుగుదొడ్లు కంపుకొడుతున్నాయి. మోడ్రన్ టాయిలెట్లలో నీరు లేకపోవడం, కలరా ఉండలు కనిపించకపోవడం ఇక్కడి ప్రత్యేకత. పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ నిర్వహకుల తీరులో మార్పు లేదని బాధితులు వాపోతున్నారు. సీసీ కెమెరాల నిఘా కూడా రెండు మూడు చోట్ల మాత్రమే ఉన్నాయని, బస్టాండ్‌కు అన్నివైపులా ఏర్పాటు చేయడంతో దొంగతనాల సమయంలో దొంగలను పట్టుకునే అవకాశం ఉంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది. ఇక వీధికుక్కలు, పందుల స్వైర విహారంతో ప్రయాణీకుల ఇబ్బందులు వర్ణణాతీతమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతుంది. ఇదిఇలా ఉండగా రాత్రి సమయంలో బస్టాండ్ ఆవరణ అంతా చీకటిమయమే అని, రెండుమూడు లైట్లు ఉన్నప్పటికీ వాటి వెలుగులు బస్టాండ్‌కు సరిపోవడం లేదని ప్రయాణీకులు చెబుతున్నారు. మధ్యాహ్నంతోపాటు పలు రద్దీ సమయాలలో బస్సులు సరైన సమయంలో రాకపోవడంతో రద్దీకి తగ్గట్లు ఏర్పాటు చేయడంలేదని ప్రయాణీకులు చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికీ దశాబ్దాల చరిత్ర కలిగిన సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమస్యల వలయంలో చిక్కుకుందని, ఆదాయంపై ఉన్న దృష్టి అవసరాలు తీర్చడంలో విఫలమైందని, ఇకనైనా మేల్కోవాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్ద సొసైటీ కావడమే మధిరకు పెద్ద శాపం



మధిర, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): యూరియ సరఫరాలో పెద్ద సొసైటీ కావడమే మధిర రైతు సేవా సహకార సంఘానికి పెద్ద శాపంగా మారింది. సరిపడ యూరియా సరఫరా లేకపోవడంతో రైతులు కట్ట యూరియ కోసం ఉరుకులు పరుగులు పెడుతున్నారు. పలుకుబడి ఉన్న వాళ్లకే యూరియా ఇస్తుండడంతో ప్రభుత్వం ప్రైవేటు ఎరువుల దుఖాణాలకు సరఫరాను తాత్కాలికంగా బంద్ చేసి కేవలం రైతు సహకార సంఘాలకు మాత్రమే యూరియా అందుతోంది. అది కూడా సరిపడినంత కాకుండా ఒక్కో సొసైటీకి కేవలం పది టన్నులు మాత్రమే ఉండడంతో మధిర మండలంలోని రైతులు యూరియా కోసం ఉరుకులు పరుకులు పెట్టాల్సి వచ్చింది. యూరియాకు డిమాండ్ ఉండడంతో మధిర సొసైటీ అధికారులు 50 టన్నులు కావాలని ఇండెంట్ పెట్టడంతో ప్రభుత్వం పది టన్నుల నిబంధన విధించడంతో మధిరకు పది టన్నులే వచ్చింది. దీనితో ఒక రైతుకు ఒక కట్ట యూరియ బస్తా మాత్రమే ఇస్తుండటంతో కట్ట యూరియ కోసం మహిళా రైతులు సైతం సొసైటీ ముందు పడిగాపులు కాయాల్సి వస్తుంది. దీన్ని నివారించేందుకు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి నాలుగు రోజుల వ్యవదిలో పెద్ద సొసైటీలు ఉన్న ప్రతి చోట అదనంగా దాదాపు పదిహేను కేంద్రాలకు లైసెన్సులు ఇప్పించగా మంత్రి తుమ్మల కూడా ఖమ్మంలో నాలుగు కేంద్రాలను తెరిపించారు. మధిర నియోజకవర్గంలో కూడా అదనంగా మరికొన్ని సెంటర్లు ఓపెన్ చేస్తే తప్ప దీనిని నివారించడం జరుగుతుందని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై వ్యవసాయ శాఖ మధిర ఏడిఏ విజయచంద్రను వివరణ కోరగా ప్రభుత్వం పది టన్నులే సరఫరా చేస్తుండడంతో పెద్ద సొసైటీలు ఉన్న చోట అదనపు కేంద్రాలకు లైసెన్సు ఇస్తున్నట్లు, మధిర సొసైటీ వారికి కూడ అదనపు కేంద్రాలు ఏర్పాటు చేస్తే తాము వ్యవసాయ శాఖ తరుపున వెంటనే ఎరువుల విక్రయ లైసెన్సు ఇస్తామని తెలిపినా వారు ముందుకు రావడంలేదని అన్నారు.

కాకర్లపల్లి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

కల్లూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి) సత్తుపల్లి మండలంలోని కాకర్లపల్లి గ్రామ నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి డివిజన్ సీపీఎం కార్యదర్శి శీల సత్యనారాయణరెడ్డి ప్రసంగిస్తూ కాకర్లపల్లి గ్రామంలో ఇంటి స్థలాలు లేక ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తునాయన్నారు. ఇంటి స్థలాల సమస్యలపై గతంలో అనేక పర్యాయాలు అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించినా ఫలితం దక్కలేదన్నారు. కాకర్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ కాలువ నిరుపయోగంగా ఉందన్నారు. సింగరేణి మట్టితో పూడ్చివేసి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిర్మ గృహాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకుడు జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సత్తుపల్లి మండలంలో భూములను సర్వే చేసి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అధికారులను కోరారు. ప్రభుత్వం స్పందించి కమ్యూనిటీ హాల్‌ను పూర్తి చేయాలన్నారు. అనంతరం సీపీఎం తరుపున ఆ పార్టీ నాయకులు సబ్‌కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, కుమారస్వామి, రామాదేవి, సీతామహాలక్ష్మి ఫరిదా, యాఖుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

వెంకన్నకు నివాళులర్పించిన పువ్వాళ్ల

ముదిగొండ, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి రాంబాబు తండ్రి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం జరిగిన ఆయన దశదినకర్మలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరయ్యారు. వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం, సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్‌కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు వెంకన్న, కందిమళ్ల వీరబాబు, నాగరాజు, శివ, మధు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శ్రీను చేయూత

వైరా, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీ రెండోవార్డు హనుమాన్‌బజార్‌లో ఓ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక చేయూతనందించిన ఒకరి ఉదంతమిది. తమ్మిశెట్టి గురవమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. అయినప్పటికీ ఆమె ఇల్లు కట్టుకోలేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉండడంతో అదే వార్డుకు చెందిన తిరుపతి శ్రీను ఆమెకు అండగా నిలిచారు. పునాది(బేస్ మట్టం) నిర్మాణానికి అవసరమైన సిమెంట్ బస్తాలకు అయిన ఖర్చు మొత్తాన్ని శ్రీను అందజేశారు. సిమెంట్ బస్తాలకు శ్రీను ఆర్థికసాయం చేయడంతో గురవమ్మ ఇంటి బేస్‌మట్టాన్ని నిర్మించుకుంది. మిగిలిన ఇంటి నిర్మాణానికి దాతలు ఎవరైనా ఆర్థిక చేయూతనందించాలని గురవమ్మ విజ్ఞప్తి చేసింది. దాతలు 9550102446ను సంప్రదించాలని కోరింది.

సమయపాలనతో విద్యాబోధన చేయాలి

కారేపల్లి, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రేలకాయలపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను గురువారం ఎంపీడీవో శ్రీనివాస్‌రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. వంటగది, స్టోర్‌రూంను పరిశీలించారు. ఎంపీడీవో సిబ్బందితో మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలలో స్థానికంగా ఉంటు సమయపాలనతో విద్యార్థులకు విద్యబోధన చేయాలన్నారు. నాణ్యత ప్రమాణలతో మెను ప్రకారం భోజనం వడ్డించాలన్నారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు

వైరా, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియాలో ఎవరైనా రెచ్చగొట్టే, కించపరిచే పోస్టులు పెడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వైరా ఎస్ఐ రామారావు హెచ్చరించారు. శాంతియుత, ప్రశాంత వాతావరణంలో పోలీసుల నిబంధనల మేరకు వినాయక నిమజ్జనాలు చేసుకోవాలని సూచించారు. ఆ మేరకు గురువారం ఎస్ఐ రామారావు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా వినాయక నిమజ్జన ఊరేగింపులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, నిర్ధేశించిన నల్లచెరువులో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయాలని స్పష్టం చేశారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

కార్మికుల ప్రమాద బీమా రూ.10లక్షలకు పెంపు

సత్తుపల్లిరూరల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణ బీమాను రూ.6లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచడం పట్ల ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్, ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. తాము చేసిన అనేక పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని, అదేవిధంగా సహజ మరణానికి రూ.1.30నుంచి రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అయితే క్లెయిమ్‌లను లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ అనే ప్రైవేట్ ఏజన్సీకి అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు.

నగరాభివృద్ధికి.. మాస్టర్‌ప్లాన్

(3వ పేజీ తరువాయి)

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అనేక సౌకర్యాలు కల్పిస్తూ రూపొందించాం. రెండునెలల్లో ఆమోదించి అమలుకు శ్రీకారంచుడతాం. పాత మాస్టర్‌ప్లాన్‌కు భిన్నంగా ఈ మాస్టర్ ప్లాన్ తయారు చేశాం. నగర జనాభా ఇప్పుడు సుమారు 6లక్షల ఉండగా.. 10లక్షల జనాభా పెరుగుదల అంచనా మేరకు కొత్తగా ఇళ్లు, కాలనీలు అనేకం రాబోతున్నాయి.

ఆంధ్రజ్యోతి: నగరం అభివృద్ధికి చేపడుతున్న ప్రత్యేక చర్యలు?

మేయర్ : వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో గడిచిన ఏడాదిన్నరగా పెద్దఎత్తున ఖమ్మం నగరంలో సుమారు రూ.2వేలకోట్లతో చేపట్టిన అబివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ తర్వాత ఖమ్మంనగరమే మోడల్‌గా ఉంది. అందుకే ప్రతిసారి ఉత్తమ కార్పొరేషన్‌గా అవార్డు అందుకుంటున్నాం. ఉమ్మడిజిల్లాతోపాటు పక్క జిల్లాల నుంచి కూడా అనేకమంది ఖమ్మం వచ్చి నివసిస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం జరుగుతున్న అబివృద్ధి పనుల పురోగతి ఎలా ఉంది?

మేయర్ : కార్పొరేషన్ పరిధిలో పూర్తి స్థాయి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీకి రూ.1200కోట్లతో ప్రతిపాదనలు చేశాం. పుణ, ఇండోర్‌లో ఉన్న ఈ విధానం వల్ల పారిశుధ్య సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అలాగే నగరంలోని వ్యర్థజలాలను శుద్ధి చేసి వదిలే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఖమ్మంనగరంలో రూ.250కోట్లతో ఊర చెరువు నుంచి అల్లీపురం వరకు చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే పలు కాలనీలకు వరద సమస్య తప్పుతుంది. మున్నేరు తీరంలో కూడా వరద కట్టల నిర్మాణం ముమ్మరంగా దీనికితోడు మంత్రి తుమ్మల సహకారంతో ఖమ్మంలో మెడికల్ కాలేజీ భవనం, ప్రభుత్వ, ప్రైవేటు విద్యారంగ సంస్థ భవనాల పనులు వేగంగా జరుగుతున్నాయి. ముస్తఫానగర్ నుంచి మమతా రోడ్డు వైపు, రైల్వేస్టేషన్ నుంచి పాత మునిసిపల్ ఆఫీస్ వరకు విస్తరణ పనులు చేపడుతున్నాం. ఇంకా కొత్తగా పలుచోట్ల విస్తరణ పనులు చేపట్టబోతున్నాం.

ఆంధ్రజ్యోతి: కార్పొరేషన్‌కు ఉన్న ఆదాయ వనరులు పరిస్థితి?

మేయర్ : పన్నుల ద్వారా ఏటా రూ.30కోట్ల ఆదాయం వస్తుంది. 75వేలపైగా తాగునీటి పంపులు ఉండగా వాటి ద్వారా నీటితీరువా సొమ్ము సమకూరుతుంది. ఇక ఎల్‌ఆర్‌ఎస్ కింద రూ.80కోట్లు రాగా.. ఈ ఆదాయం పెంచుకునేందకు ఇంటి పన్నులు, షాపింగ్‌కాంప్లెక్స్ పనులపై కొత్త ప్రతిపాదనలు చేస్తున్నాం. పన్నుల రివిజన్ వల్ల అదనంగా రూ.50లక్షల ఆదాయం వస్తుంది.

ఆంధ్రజ్యోతి: అంటువ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

మేయర్ : ఇళ్ల మధ్య చాలా ఖాళీప్లాట్లు ఉన్నాయి. నోటీసులిచ్చినా చాలా మంది యజమానుల నుంచి స్పందన లేదు. ఇకపై యజమానులు నిర్లక్ష్యం చేస్తే కార్పొరేషన్ ద్వారా ప్లాట్లు శుభ్రం చేయించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఆ ఖర్చుకు సంబంధించి సొమ్ములను ప్లాట్ల యజమానులనుంచి వసూలు చేస్తాం. ఇక పారిశుధ్య చర్యల్లో భాగంగా నగరంలో 60ట్రాక్టర్లతో 84 స్వచ్ఛఆటోలతో చెత్తను సేకరిస్తున్నాం. మందు పిచికారీ, ఫాగింగ్ ద్వారా దోమల నివారణ చర్యలు చేపడుతున్నాం. మానవవ్యర్థాల శుద్ధీకరణ కోసం రూ.5.48కోట్లతో దానవాయిగూడెం వద్ద కర్మాగారం ఏర్పాటుచేసి ఎరువులను తయారుచేస్తున్నాం. హరితహారం మొక్కలకు అందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నగర సుందరీకరణకు చేపడుతున్న చర్యలు?

మేయర్ : రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా వెలుగుమట్ల అర్బన్ అటవీపార్కు, లకారం పార్కు, ఇతర డివిజన్లలో కూడా పార్కులున్నాయి. డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశాం. వెలుగుమట్ల పార్కు ప్రధాన రహదారి నుంచి వెలుగమట్ల వరకు డబుల్‌రోడ్, లైటింగ్ ఏర్పాటుచేసి ఖమ్మం -వైరారోడ్డుకు వెలుగుమట్ల పార్కును అనుసంధానం చేయబోతున్నాం.

ఆంధ్రజ్యోతి: అమృత్ పథకం పనులు ఎంతవరకు వచ్చాయి?

మేయర్ : తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం సుమారు రూ.229కోట్లు కేటాయించింది. దీని ద్వారా సుమారు 606 కి.మీ. వరకు తాగు నీటి పైపులైన్లు వేశాం. కొత్తగా 45వేల తాగునీటి కుళాయిలు, 18ట్యాంకులు నిర్మించాం.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

▸ ఎమ్మెల్యే మట్టా రాగమయి



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మంచి లక్ష్యాలతో విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. కల్లూరులోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు భవిషత్తులో ఉన్నతంగా ఎదగాలంటే ఎలా ముందుకు సాగాలన్న అంశాలు, నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కల్లూరు సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్ ప్రసంగిస్తూ అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహానీయులను సూర్తిదాయకంగా తీసుకుని విద్యార్థులు ఉన్నతంగా రాణించాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రేరణ తరగుతుల్లో ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ తరుపున కె.లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమానికి చేయూతనందించారు. రిసోర్స్ పర్సన్స్‌గా డి రంజిత్, యు శ్రీరామ్, డి సుధాకర్‌లు ఈ సందర్భంగా విద్యార్థుల్లో భయాందోళన తొలిగిపోయేలా, సానుకూల దృక్పథం అలవర్చుకునేలా, లక్ష్యసాధన నిర్దేశించుకునేలా తదితర మెళుకులవల గురించి వారు అవగాహన కల్పించారు. గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ కనకదుర్గా, ఏఎంసి ఛైర్మన్ బాగం నీరజదేవి, తహసిల్దార్ సాంబశివుడు. ఎస్ఐ హరిత పాల్నొన్నారు.

పెనుబలి: మండలంలోని టేకులపల్లి ఆదర్శ పాఠశాలలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ఆధ్వర్యంలో గురువారం మోటివేషన్ తరగతులు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ రూపస్ తెలిపారు. ఇన్‌స్పెయిర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గోల్ సెట్టింగ్, సంస్కారంపై డి.రంజిత్, యు.శ్రీరామ్, డి.సుధాకర్‌లు అవగాహన కల్పించారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

▸ టీడీపీ రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి రామనాథం

చింతకాని, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు రైతులు పెసర, పత్తి, వరి పంటలను తీవ్రంగా నష్టపోయారని టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలకు పాడైన పంటలను టీడీపీ నాయకులు గురువారం పరిశీలించి మాట్లాడుతూ.. అధిక వర్షాలకు కోతకు వచ్చిన పెసర పంట పాడై గింజలు బూజు పట్టాయని, పత్తి పంటలో నీళ్లు నిలిచి ఎర్రబారి, పూత రాలుతుందన్నారు. ప్రభుత్వం వ్యవసాయ అధికారులచే వెంటనే పంట నష్టాన్ని సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలని, పాడైన పెసలను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డిని కలసి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు మందడపు సుధాకర్, టీడీపీ మండల అధ్యక్షడు తేలుకుంట్ల శ్రీను, బోనకల్ మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, నాయకులు నున్నా తాజుద్దీన్, నన్నక రామారావు, పెంట్యాల రామారావు, నన్నక గోపాలరావు, గంట సత్యనారయణ, మల్లెల సత్యనారాయణ, గురజాల చిన్నమాధవరావు, తాళ్లూరి శేషయ్య, రాము, ముప్పాళ్ల కోటయ్య, దాసరి లక్ష్మీ నరసయ్య, కిషోర్ చౌదరి, కొనకంచి లక్ష్మీనారాయణ, సురేష్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా విధానం

బోనకల్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ప్రమాణాలు, ఇంటిగ్రేటెడ్ విద్యా విధానంతో పేద విద్యార్థులకు విద్య అందించడం జరుగుతుందని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో 25 ఎకరాల భూమిలో అత్యాధునిక హంగులతో రూ.350 కోట్ల నిధుల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆయన అదనపు కలెక్టర్ శ్రీజతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం నాటికి భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రానికే రోల్ మోడల్‌గా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఈ పాఠశాల వేదికగా మారనుందన్నారు. మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చే వర ప్రదాయినిగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను అభివర్ణించారు.

సర్దుబాటు.. ఇంకెన్నాళ్లు?

(3వ పేజీ తరువాయి)

151 నుంచి 200 మంది విద్యార్థులు ఉంటే ఆరుగురు ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఆదేశాలున్నాయి. అయితే, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక తరగతులను ఒకరిద్దరు ఉపాధ్యాయులతోనే నెట్టుకొస్తున్నారు. మరీ మారుమూల గ్రామాల్లోనైతే ఒకే ఉపాధ్యాయుడు దిక్కవుతున్నారు. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన చదువు అందడం లేదు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రతీ తరగతికి లేదా సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వాలని ఎస్జీటీలు చాలా కాలంగా విద్యా శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నా ఫలితం లేదు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడితో పాటు ఒక ప్రధానోపాధ్యాయుడిని కేటాయించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. జిల్లాలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియపై జిల్లా విద్యాశాఖ వివరాలు సేకరిస్తోంది. యూడైస్‌లో నమోదు చేసిన వివరాల ప్రకారం సర్దుబాటు చేయాల్సిన ఉపాధ్యాయుల వివరాలను మండలాల వారీగా సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఇది వరకే ఎంఈవోలను ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిన ఉపాధ్యాయుల వివరాలపై కసరత్తు ప్రారంభమైంది. పూర్తి సమాచారం రాగానే కలెక్టర్‌కు నివేదిక అందజేస్తే తదుపరి చర్యలపై కలెక్టర్ నిర్ణయం తీసుకోనున్నారు.

జిల్లాలో కొన్ని పాఠశాలలో ఇలా,

బోనకల్ మండలం ముష్టికుంట్ల జెడ్పీహెచ్‌లో 112 మంది విద్యార్థులకు 10 మంది ఉపాధ్యాయులు, ఆళ్లపాడు పాఠశాలలో 69మంది విద్యార్థులకు 10మంది ఉపాధ్యాయులు, బోనకల్‌లో 107మంది విద్యార్థులకు 14మంది ఉపాధ్యాయులు, బ్రాహ్మణపల్లిలో 45మంది విద్యార్థుకు 8మంది ఉపాధ్యాయులు, చిరునోములలో49 మంది విద్యార్థులకు 9మంది, చింతకాని మండలం నేరడ బడిలో 75మందికి 11 మంది టీచర్లు, ప్రొద్దుటూర్‌లో 51మంది విద్యార్థులకు 9 మంది, బస్వాపురంలో 51 మంది చిన్నారులకు 12మంది, ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ పాఠశాలలో 381 మంది విద్యార్థులకు 17మంది, రిక్కాబజార్ పాఠశాలలో 299మంది విద్యార్థులకు ఆరుగురు, పుట్టకోట పాఠశాలలో 60మంది విద్యార్థులకు 8మంది, కొణిజర్ల మండలం పల్లిపాడులో 63మంది విద్యార్థులకు 9మంది ఉపాధ్యాయులున్నారు.